News Daily
ఎడిటర్ :
B. ఉపేందర్
cknews7484@gmail.com
Visit in : www.cknewstv.in

# CK NEWS
చంద్రకాంత్
తెలుగు దినపత్రిక

Website cknewstv.in

సంపుటి : 03 | సంచిక :69 | ఖమ్మం | శనివారం, ఏప్రిల్ 26, 2025 | CK NEWS | పేజీలు : 08

Hyderabad, Karimnagar, Khammam, Nalgonda, Nizamabad, Warangal, Mahabubnagar. Rangareddy, Medak, Adilabad

## రాష్ట్రంలో 250 మంది పాకిస్థానీయులు

- మినహాయింపు ఉన్న వారు, దీర్ఘకాలిక వీసాలపై వచ్చిన వారు మినహా మిగతా వారంతా తక్షణమే వెళ్లిపోవాలి
- డీజీపీ జితేందర్ ఆదేశం
- కొంత మంది విషయంలో మల్లగుల్లాలు



రాష్ట్రంలో మొత్తం 250 మంది పాకిస్థానీయులు ఉన్నట్లు పోలీసులు లెక్క తేల్చారు. హైదరాబాద్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో 208 మంది, సైబరాబాద్ పరిధిలో 39 మంది, రాచకొండ పరిధిలో ముగ్గురు ఉన్నట్లు నిర్ధారణకు వచ్చారు. ఇందులో పర్యాటక వీసాలపై వచ్చిన వారి సంఖ్య స్వల్పమే. ఎక్కువ మంది దీర్ఘకాలిక వీసాలపై ఉంటున్నారు. దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించిన పహల్గాం ఉగ్ర దాడి నేపథ్యంలో మన దేశంలో ఉన్న పాకిస్థానీయుల వీసాలు రద్దు చేస్తున్నట్లు కేంద్రం ప్రకటించిన సంగతి తెలిసిందే. కేంద్ర హోంమంత్రి అమిత్‌షా స్వయంగా అన్ని రాష్ట్రాల ముఖ్యమంత్రులతో

వివరాలు 2లో..



# మరోసారి పాక్‌ను ఓడించాలి

- ప్రధాని మోదీ... ఇందిరను ఆదర్శంగా తీసుకోవాలి
- పహల్గాం ఉగ్రదాడి హేయమైన చర్య: సీఎం రేవంత్‌రెడ్డి
- పీపుల్స్ ప్లాజా నుంచి ఇందిరాగాంధీ విగ్రహం వరకు కొవ్వొత్తుల ర్యాలీ

వివరాలు 2లో..



## ఏ ఒక్కరూ ఇండియాలో కనిపించొద్దు

యూపీలో వెయ్యి మంది పాకిస్తానీయులు ఏరివేత మొదలుపెట్టిన యోగీ



జమ్మూకాశ్మీర్ లోని పహల్గాం ఉగ్రదాడి తర్వాత పాకిస్తాన్ పై కఠిన ఆంక్షలు విధించింది. సింధు జలాలను రద్దు చేయడంతోపాటు అన్ని రకాల దౌత్య సంబంధాలను తెగదెంపులు చేసుకుంది. పాక్ జాతీయులు వీసాలు రద్దు చేసింది. భారత్ లో ఉన్న పాక్ జాతీయులు వెంటనే దేశం విడిచి వెళ్లిపోవాలని ఆదేశించింది. ఏప్రిల్ 29 లోపు పాక్ జాతీయులు

వివరాలు 2లో..

## తన పేరిట వసూళ్లు...

పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి తీవ్ర ఆగ్రహం




- మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి పీఏలమని చెప్పి మోసాలు
- బుస్సా వెంకటరెడ్డి, మచ్చ సురేశ్‌లను అరెస్టు చేసిన నాగోల్ పోలీసులు
- అధికారులకు ఫోన్లు చేసి పనులు చేయాలని, వసూళ్లకు ఒత్తిడి
- అనుమానంతో అధికారుల ఆరా.. మంత్రి డీపీఓ ఫిర్యాదుతో అరెస్ట్
- ఎవరైనా తన పేరు చెబితే కార్యాలయానికి తెలపాలని మంత్రి సూచన

వివరాలు 2లో..

## బ్యాంకు లింకేజీ ఉంటేనే.. యువతకు ఉపాధి యూనిట్లు

రాజీవ్ యువ వికాసంలో తప్పనిసరిగా అమలు




రాజీవ్ యువ వికాసం పథకం కింద మంజూరు చేసే యూనిట్లకు బ్యాంకు లింకేజీని ప్రభుత్వం తప్పనిసరి చేసింది. రాయితీ పోను మిగతా వాటా భరించేందుకు లబ్ధిదారు సిద్ధంగా ఉన్నా యూనిట్లు మంజూరు చేయకూడదని నిర్ణయించింది. పథకం అమల్లో పారదర్శకత పెంచేందుకు, నిధులు పక్కదారి పట్టకుండా ఉండేందుకు ఈ నిర్ణయం తీసుకుంది. ఇటీవల ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ జిల్లా సంక్షేమాధికారులతో నిర్వహించిన సమీక్ష సమావేశంలో ఈ మేరకు స్పష్టత ఇచ్చింది. క్షేత్ర స్థాయిలో పరిశీలన తర్వాత అర్హుల జాబితాను బ్యాంకర్లకు పంపించి, ఆ యూనిట్లకు

వివరాలు 2లో..

## అభివృద్ధి, సంక్షేమాన్ని ప్రపంచానికి చాటి చెప్పాం

- భారత్ సమ్మిట్‌లో తెలంగాణకు పెట్టుబడులను ఆహ్వానించాం
- ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క

హైదరాబాద్: తెలంగాణలో జరుగుతున్న అభివృద్ధిని, సంక్షేమాన్ని భారత్ సమ్మిట్ వేదికగా ప్రపంచానికి చాటిచెప్పామంటూ ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క తెలిపారు. శుక్రవారం నోవాటెల్ హోటల్‌లో మంత్రులు శ్రీధర్‌బాబు, పొన్నం ప్రభాకర్, కేంద్ర మాజీ మంత్రి సల్మాన్‌ఖుర్షీద్, పీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్ గౌడ్, భారత్ సమ్మిట్ కన్వీనర్ పుష్పరాజ్, ఎమ్మెల్యేలు మల్‌రెడ్డి రంగారెడ్డి, రాంమోహన్‌రెడ్డి తదితరులతో కలసి మీడియాతో భట్టి మాట్లాడుతూ... “ఈ సదస్సు ద్వారా తెలంగాణకు పెట్టుబడులు ఆహ్వానించాం. గతంలో ప్రపంచం మొత్తం రెండు కూటములుగా

వివరాలు 2లో..




## మీకు డబ్బున్న వాళ్లే కనిపిస్తారా?

- పిఠాపురంలో దళితులను వెలివేస్తే డిప్యూటీ సీఎం పవన్ పట్టించుకోలేదన్న వైసీపీ నేత పేర్ని
- వీరయ్య చౌదరి మద్యం గొడవల్లో చంపేస్తే హోంమంత్రి అనిత అక్కడకు పరిగెత్తుకెళ్లారన్న పేర్ని
- కూటమి సర్కార్‌కు బిల్డప్ ఎక్కువ, బిజినెస్ తక్కువ అంటూ ఎద్దేవా



వివరాలు 2లో..

## నీళ్లు ఆపేస్తే మోదీ శ్వాస ఆపేస్తాం..



- నీళ్లు ఆపేస్తే ఊరుకుంటామా... నీ శ్వాస ఆపేస్తాం... హిందువుల రక్తం పారిస్తాం: ప్రధాని మోదీకి హఫీజ్ సయీద్ వార్నింగ్
- ఇస్లామాబాద్ సభలో హఫీజ్ సయీద్ సంచలన వ్యాఖ్యలు
- పాకిస్థాన్‌కు నీళ్లు ఆపుతావా అంటూ మండిపాటు
- కశ్మీర్‌లో డ్యాం కట్టి నీళ్లు ఆపితే మేం ఊరుకుంటామా అని ఆగ్రహం

“నీళ్లు ఆపేస్తే మోదీ శ్వాస ఆపేస్తాం. కశ్మీర్ నదుల్లో హిందువుల రక్తం పారిస్తాం. యుద్ధం మొదలు పెడతాం. మీ అంతు చూస్తాం” అంటూ వరల్డ్ మోస్ట్ వాంటెడ్ ఉగ్రవాది,

వివరాలు 2లో..

## కోనసీమ జిల్లాలో... సీబీఐ అధికారులం అంటూ రూ.30 లక్షలకు టోకరా



- కోనసీమ జిల్లా కొత్తపేటలో భారీ సైబర్ మోసం
- విశ్రాంత ఉద్యోగినిని లక్ష్యంగా చేసుకున్న సైబర్ నేరగాళ్లు
- సీబీఐ అధికారులమని ఫోన్, వీడియో కాల్‌తో బెదిరింపు
- కుమారులను చంపుతామని భయపెట్టి రూ.30 లక్షల వసూలు
- బాధితురాలి ఫిర్యాదుతో పోలీసుల దర్యాప్తు

వివరాలు 2లో..

అంబేద్కర్ కోనసీమ జిల్లా కొత్తపేటలో సైబర్ నేరగాళ్లు తెగబడ్డారు. తాము సీబీఐ అధికారులమని బెదిరించి, ఓ విశ్రాంత ఉద్యోగిని నుంచి ఏకంగా రూ. 30 లక్షలు కాజేశారు. బాధితురాలు పోలీసులను ఆశ్రయించడంతో ఈ భారీ మోసం వెలుగులోకి వచ్చింది. వివరాల్లోకి వెళితే, కొత్తపేటకు చెందిన ఓ మహిళ ఇటీవల రిటైర్ అయ్యారు. ఆమె తన బ్యాంకు ఖాతాలో సుమారు రూ.30 లక్షల నగదు జమ చేశారు.

## మంత్రివర్గ విస్తరణపై చర్చలు సాగుతున్నాయి

- తెలంగాణ మంత్రివర్గ విస్తరణ అంశంపై టీపీసీసీ చీఫ్ కీలక వ్యాఖ్యలు
- ఇది ముఖ్యమంత్రి, అధిష్ఠానం పరిధిలోని అంశమన్న టీపీసీసీ చీఫ్
- ఆరు స్థానాలు ఖాళీ ఉండగా పదవులు ఆశిస్తున్న వారు ఎక్కువగా ఉన్నారని వ్యాఖ్య

వివరాలు 2లో..



## నలుగురు కాదు... విజయవాడలో 10 మంది ఉగ్రవాదులు?

- ఏపీ రాజధాని ప్రాంతంలో ఉగ్రవాదుల కదలికలు
- నలుగురు ఉగ్రవాదులు ఉన్నట్టు రెండు నెలల క్రితం హెచ్చరించిన కేంద్ర నిఘా వర్గాలు
- మరో ఆరుగురు ఉన్నట్టు గుర్తించిన స్థానిక పోలీసులు

విజయవాడలో నిషేధిత సిమి (స్టూడెంట్స్ ఇస్లామిక్ మూవ్‌మెంట్ ఆఫ్ ఇండియా) సానుభూతిపరుల కదలికలు ఉన్నాయన్న సమాచారంతో పోలీసులు అప్రమత్తమయ్యారు. కేంద్ర నిఘా సంస్థల నుంచి అందిన నిర్దిష్టమైన సమాచారం మేరకు, నగరంలో పది మంది అనుమానితులపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి,

వివరాలు 2లో..



# మరోసారి పాక్‌ను ఓడించాలి

పహల్గాంలో పర్యాటకులపై పాకిస్థాన్ ప్రేరేపిత ఉగ్రవాదులు జరిపిన పాశవిక దాడిని ఖండిస్తున్నామని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. ఇందిరాగాంధీని ఆదర్శంగా తీసుకొని మరోసారి పాకిస్థాన్‌ని ఓడించాలని, పాక్ ఆక్రమిత కశ్మీర్ (పీవోకే)ని భారత్‌లో కలపాలని ప్రధాని మోదీకి సూచించారు.
ఉగ్రవాదుల దాడిలో మరణించినవారికి నివాళిగా, బాధితులకు సంతాప సూచకంగా హైదరాబాద్‌లోని నెక్లెస్ రోడ్ పీపుల్స్ ప్లాజా నుంచి ఇందిరాగాంధీ విగ్రహం వరకు శుక్రవారం సాయంత్రం కొవ్వొత్తుల ర్యాలీ చేపట్టారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్‌రెడ్డి మాట్లాడుతూ.. 'ఇది భావోద్వేగమైన సందర్భం. దేశ సార్వభౌమాధికారాన్ని కాపాడాలని ప్రధాని మోదీకి విజ్ఞప్తి చేస్తున్నా' అని అన్నారు. భారత్.. ప్రశాంతంగా అభివృద్ధి పథంలో వెళ్తుండటాన్ని జీర్ణించుకోలేక దేశంలోకి చొచ్చుకుని వచ్చి పర్యాటకుల ప్రాణాలు తీయడం హేయమైన చర్యగా అభివర్ణించారు. ఇలాంటి దాడులు పునరావృతం కాకుండా కేంద్ర ప్రభుత్వం కఠినంగా వ్యవహరించాలని కోరారు.
రాజకీయాలకు, పార్టీల సిద్ధాంతాలకు అతీతంగా అంతా ఏకమై ఉగ్రవాదంపై పోరాడాలని పిలుపునిచ్చారు. ఈ విషయంలో కేంద్రానికి సంపూర్ణ మద్దతు తెలియజేస్తూ రాష్ట్ర ప్రభుత్వం తరఫున వేల మందితో ర్యాలీ చేపట్టామని చెప్పారు. "అందరం ఏకమై ఉగ్రవాదాన్ని అంతమొందించి ప్రపంచానికి ఆదర్శంగా నిలవాలి. దాడికి పాల్పడినవారిని కఠినంగా శిక్షించాలి. మరణించిన వారి కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి ప్రకటిస్తున్నా. ఆయా కుటుంబాలకు అండగా నిలబడతాం. 1967, 1971లలో ఉగ్రవాదులు ఇలాంటి దాడులే చేస్తే ఇందిరాగాంధీ దీటైన జవాబు ఇచ్చారు. ఆ సందర్భంలో ఇందిరాగాంధీని వాజ్‌పేయి దుర్గామాతతో పోల్చారు. దుర్గామాత భక్తులుగా ప్రధాని మోదీ... ఇందిరాగాంధీని ఆదర్శంగా తీసుకోవాలి. కోట్లాది భారతీయులంతా మీకు(మోదీకి) మద్దతుగా ఉన్నారు. మరోసారి పాకిస్థాన్‌ని ఓడించాలి. ఆ దేశాన్ని రెండు ముక్కలు చేయాలి. పాక్ ఆక్రమిత కశ్మీర్ (పీవోకే)ని భారత్‌లో కలపాలి" అని ముఖ్యమంత్రి పేర్కొన్నారు.

**హాజరైన 100 దేశాల ప్రతినిధులు**

పీపుల్స్ ప్లాజా నుంచి మొదలైన ర్యాలీలో యువకులు, మహిళలు పెద్దఎత్తున పాల్గొన్నారు. జాతీయ జెండా పట్టుకొని పాకిస్థాన్‌కి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ముస్లింలు నలుపు రంగు రిబ్బన్‌లు ధరించి ర్యాలీలో పాల్గొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న 'భారత్ సమ్మిట్'లో పాల్గొనడానికి వచ్చిన సుమారు 100 దేశాల ప్రతినిధులు కొవ్వొత్తుల ర్యాలీలో పాల్గొన్నారు. పాల్గొన్న ప్రజలంతా ఇందిరాగాంధీ విగ్రహం వద్ద సెల్‌ఫోన్‌లో లైట్లు వెలిగించి తమ సంఘీభావం తెలిపారు. కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నేత, విదేశాంగ శాఖ మాజీ మంత్రి సల్మాన్ ఖుర్షీద్, ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రులు దామోదర్ రాజనర్సింహ, శ్రీధర్‌బాబు, పొన్నం ప్రభాకర్, పొంగులేటి శ్రీనివాసరెడ్డి, జూపల్లి కృష్ణారావు, సీతక్క, ఎంఐఎం జాతీయ అధ్యక్షుడు, ఎంపీ అసదుద్దీన్ ఒవైసీ, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌ఛార్జి మీనాక్షి నటరాజన్, పీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్ గౌడ్, సీఎస్ శాంతికుమారి, ఎంపీలు చామల కిరణ్‌కుమార్‌రెడ్డి, అనిల్‌కుమార్, ఎమ్మెల్యేలు మల్‌రెడ్డి రంగారెడ్డి, కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి, దానం నాగేందర్, ఎమ్మెల్సీ విజయశాంతి, జీహెచ్‌ఎంసీ మేయర్ విజయలక్ష్మి, కాంగ్రెస్ నేతలు జగ్గారెడ్డి, వి.హనుమంతరావు, మధుయాస్కీ గౌడ్, అంజన్‌కుమార్ యాదవ్, శాప్ ఛైర్మన్ శివసేనారెడ్డి సహా పలువురు పాల్గొన్నారు.

# ఏ ఒక్కరూ ఇండియాలో కనిపించొద్దు

- మొదటి పేజి తరువాయి
ఏ ఒక్కరూ ఇండియాలో కనిపించొద్దని ఆర్డర్స్ పాస్ చేసింది. పహల్గాం ఉగ్రదాడి తర్వాత పాకిస్తాన్ పై భారత్ చర్యలు ముమ్మరం చేసింది. ఇప్పటికే పాక్ జాతీయులు వీసాలు రద్దు చేసిన భారత్.. వారిని దేశం నుంచి పంపించే చర్యలు చేపట్టింది. ఈ క్రమంలో కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా అన్ని రాష్ట్రాలకు కీలక ఆదేశాలు జారీ చేశారు. దేశంలో ఏమూలన పాకిస్తానీలు ఉన్నా గుర్తించి వారిని ఏప్రిల్ 29లోగా దేశం నుంచి పంపించాలని ఆదేశాలు జారీ చేశారు. అమిత్ ఉత్తర్వులతో ఆయా రాష్ట్రాలు చర్యలు చేపట్టాయి. యూపీ సీఎం యోగి ఆదిత్యానాథ్ పాక్ జాతీయులను గుర్తించే పనిలో పడ్డారు. యూపీలో పెద్ద ఎత్తున పాక్ జాతీయులు ఉన్నట్లు గుర్తించారు.

**యుపిలో 1,000 మందికి పైగా పాకిస్తానీయులు**

యూపీ పోలీసు ఉన్నతాధికారుల తెలిపిన వివరాల ప్రకారం.. ప్రస్తుతం రాష్ట్రంలో 1,000 నుంచి 1,200 మంది పాకిస్తానీ జాతీయులు నివసిస్తున్నారు. కేంద్ర ప్రభుత్వం అధికారిక బహిష్కరణ ఉత్తర్వు ఇంకా అందలేదు. ఆదేశం జారీ అయిన వెంటనే స్వదేశానికి తిరిగి పంపే ప్రక్రియను ప్రారంభించడానికి సన్నాహాలు జరుగుతున్నాయి.
ఏప్రిల్ 22న పహల్గాంలోని బైసారన్ గడ్డి మైదానంలో జరిగిన ఉగ్రవాద దాడిలో 26 మంది టూరిస్టులు ప్రాణాలు కోల్పోయారు. ఈ దాడిని పాకిస్తాన్ ప్రేరేపిత ఉగ్రవాద చర్యగా భారత ప్రభుత్వం నిర్ధారించింది. తీవ్రవాదాన్ని అంతంచేయడమే లక్ష్యంగా నిర్ణయాత్మక చర్యలు తీసుకుంటామని ప్రతిజ్ఞ చేసింది.

# తన పేరిట వసూళ్లు... పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి తీవ్ర ఆగ్రహం

:తెలంగాణ రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి పేరును అడ్డం పెట్టుకుని మోసాలకు పాల్పడుతున్న ఇద్దరు వ్యక్తులను హైదరాబాద్‌లోని నాగోల్ పోలీసులు అరెస్టు చేశారు. మంత్రి పీఏలమని చెప్పుకుంటూ వీరు వసూళ్లకు పాల్పడినట్లు ఆరోపణలున్నాయి.
ఉమ్మడి వరంగల్ జిల్లాకు చెందిన బుస్సా వెంకటరెడ్డి (30), మచ్చ సురేశ్ (30) అనే ఇద్దరు వ్యక్తులు ప్రస్తుతం హైదరాబాద్ నాగోల్‌లోని వేర్వేరు ప్రాంతాల్లో నివాసం ఉంటున్నారు. వీరిలో సురేశ్ చిల్పూర్ మండలం పల్లగుట్ట గ్రామస్థుడు కాగా, బుస్సా వెంకటరెడ్డి భూపాలపల్లి జిల్లా చిట్యాలకు చెందినవాడు. సురేశ్ హైదరాబాద్‌లో క్యాబ్ డ్రైవర్‌గా పనిచేస్తున్నాడు.
వీరిద్దరూ కొంతకాలంగా తాము మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి పీఏలమని ఫోన్లలో పరిచయం చేసుకుంటూ మోసాలకు తెరలేపారు. సురేశ్ తన మొబైల్ నంబర్ నుంచి పలువురు అధికారులకు ఫోన్లు చేశాడు. మార్చి 29న చౌటుప్పల్ సీఐకి ఫోన్ చేసి, అనుమానాస్పదంగా మృతి చెందిన ఓ మహిళ పోస్టుమార్టం నివేదిక కావాలని అడిగాడు. నార్సింగి సీఐకి ఫోన్ చేసి ఓ సివిల్ కేసులో తమ వారికి అనుకూలంగా వ్యవహరించాలని కోరాడు.
సికింద్రాబాద్ జేబీఎస్ పర్సనల్ ఆఫీసర్‌కు ఫోన్ చేసి ఓ డ్రైవర్ బదిలీ గురించి, ఘట్‌కేసర్ ఎక్సైజ్ సీఐకి ఫోన్ చేసి గంజాయి కేసులో పట్టుబడిన వాహనం విడుదల గురించి మాట్లాడాడు. అంతేకాకుండా, ఓ డిగ్రీ కాలేజీ యాజమాన్యానికి సీటు విషయంలో, యూనియన్ బ్యాంక్ మేనేజర్‌కు రూ.10 లక్షల వ్యక్తిగత రుణం మంజూరు చేయాలని ఫోన్లు చేసినట్లు తెలిసింది.
మరో నిందితుడు వెంకటరెడ్డి సైతం ఇదే తరహాలో గోపాలపురం ఎస్సై, ట్రాఫిక్ సీఐ, భూపాలపల్లి సీఐ, ఉప్పల్ సీఐ, టపాచపుత్ర సీఐ, నాచారం సీఐ, పెద్దకొత్తపల్లి సీఐ, నాగోల్ సీఐలతో పాటు రాజేంద్రనగర్ ఎమ్మెల్యే పీఏకు కూడా ఫోన్ చేసి, పలు పనుల విషయమై తమకు అనుకూలంగా ఉండాలని ఒత్తిడి తెచ్చినట్లు సమాచారం.
వీరి వ్యవహార శైలిపై అనుమానం వచ్చిన పలువురు అధికారులు మంత్రి పొంగులేటి వద్ద డేటా ప్రాసెసింగ్ ఆఫీసర్‌గా (డీపీఓ) పనిచేస్తున్న నరేశ్‌ను సంప్రదించారు. ఈ పేర్లతో ఎవరూ మంత్రి వద్ద పీఏలుగా పనిచేయడం లేదని నిర్ధారణ కావడంతో అసలు విషయం వెలుగులోకి వచ్చింది. దీంతో నరేశ్ వెంటనే నాగోల్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేపట్టి, సాంకేతిక ఆధారాలతో నిందితులిద్దరినీ గుర్తించి అదుపులోకి తీసుకున్నారు.

**స్పందించిన పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి**

ఈ ఘటనపై మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తీవ్రంగా స్పందించారు. తన పేరు చెప్పి ఎవరు మోసాలకు పాల్పడినా కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఎవరైనా తన పీఏలమని ఫోన్ చేస్తే అనుమానం వస్తే, వెంటనే సచివాలయంలోని తన కార్యాలయ నంబర్లు 040-23451072... 040-23451073కు ఫోన్ చేసి సమాచారం ఇవ్వాలని సూచించారు. ఇలాంటి వారిని ఉపేక్షించేది లేదని ఆయన స్పష్టం చేశారు.

## బ్యాంకు లింకేజీ ఉంటేనే.. యువతకు ఉపాధి యూనిట్లు

- మొదటి పేజి తరువాయి
బ్యాంకు లింకేజీ తప్పనిసరి చేయాలని సూచించింది.
యువ వికాసం పథకం కింద రాష్ట్రవ్యాప్తంగా 16.23 లక్షల దరఖాస్తులు వచ్చాయి. ఇందులో కేటగిరీ-1 కింద రూ.50 వేల విలువైన యూనిట్‌కు నూరుశాతం రాయితీ ఉంది. బ్యాంకు లింకేజీ లేకుండా ఈ రుణాన్ని అమలు చేయాలని ఇప్పటికే ప్రభుత్వం నిర్ణయించింది. కేటగిరీ-2, 3, 4లలో యూనిట్ వ్యయంలో రాయితీ తీసివేయగా, లబ్ధిదారు వాటా కింద బ్యాంకు రుణం తీసుకోవాలి. కేటగిరీ-2 కింద యూనిట్ వ్యయం రూ.లక్షలో పదిశాతం, కేటగిరీ-3 కింద రూ.లక్ష - రూ.2 లక్షల వరకు 20 శాతం, కేటగిరీ-4 కింద రూ.2 లక్షలు-రూ.4 లక్షల వరకు 30 శాతం చొప్పున బ్యాంకు లింకేజీ తప్పనిసరి. గతంలో బ్యాంకు రుణాలు సకాలంలో మంజూరు కాకపోవడం, తప్పనిసరిగా లబ్ధిదారు ఇచ్చే రుణానికి పూచీకత్తు పెట్టాలని చెప్పడంతో కొందరికి యూనిట్లు మంజూరైనా, రాయితీ విడుదలైనా పథకం అమలు కాలేదు. ఈ తరహా పరిస్థితులను అధిగమించేందుకు యూనిట్ వ్యయంలో రాయితీ తీసివేయగా, మిగతా మొత్తాన్ని సొంతంగా భరిస్తే యూనిట్ మంజూరు చేయాలన్న చర్చ జరిగింది. ఈ తరహా విధానంతో పథకం లక్ష్యం నెరవేరదని, స్వయం ఉపాధి పథకాలు పక్కదారి పట్టే అవకాశాలున్నట్లు ప్రభుత్వం భావించింది. పథకం కింద ఎంపికైన వారికి తప్పనిసరిగా బ్యాంకు రుణం ఇవ్వాలని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ఇటీవల బ్యాంకర్లను ఆదేశించారు. రుణం కింద బ్యాంకులు రూ.1,600 కోట్లు భరిస్తే దాదాపు 5 లక్షల మందికి స్వయం ఉపాధి యూనిట్లు మంజూరవుతాయని తెలిపారు.

**బీసీ సంక్షేమ శాఖకు రూ.4,639.81 కోట్లు విడుదల**

బీసీ సంక్షేమ శాఖ పరిధిలో కల్యాణలక్ష్మి, ఉపకారవేతనాల కోసం ప్రభుత్వం రూ.4,639.81కోట్లు విడుదల చేసింది. కల్యాణలక్ష్మికి రూ.2,173 కోట్లు, బీసీ, ఈబీసీ విద్యార్థుల పోస్టుమెట్రిక్ ఉపకారవేతనాలు, బోధన ఫీజుల కోసం రూ.2,386 కోట్లు, బీసీ విదేశీ విద్యా నిధి పథకానికి రూ.80 కోట్లు ఇచ్చింది.

## రాష్ట్రంలో 250 మంది పాకిస్థానీయులు

- మొదటి పేజి తరువాయి
మాట్లాడారు. మినహాయింపు ఉన్న వారు, దీర్ఘకాలిక వీసాలపై వచ్చిన వారు మినహా మిగతా వారంతా గడువులోగా పాకిస్థాన్ వెళ్లిపోవాలని డీజీపీ జితేందర్ శుక్రవారం ఆదేశాలు జారీ చేశారు. ఈ మేరకు ప్రకటన విడుదల చేశారు. వైద్యపరమైన అవసరాల కోసం వచ్చినవారు ఈ నెల 29, మిగతా వారు ఈ నెల 27లోపు దేశం వదిలి వెళ్లిపోవాలని అందులో స్పష్టం చేశారు. పంజాబ్‌లో ఉన్న అటారీ సరిహద్దు ఏప్రిల్ 30 వరకు తెరిచి ఉంటుందని తెలిపారు. రాయబార, అధికారిక వీసాలపై వచ్చిన వారికి రద్దు నిర్ణయం వర్తించదని పేర్కొన్నారు.

**బంధువులను కలుసుకునేందుకు వచ్చే వారే ఎక్కువ**

పాకిస్థానీయుల్లో ఎక్కువ మంది రాష్ట్రానికి.. మరీ ముఖ్యంగా హైదరాబాద్‌కు తమ బంధువులను కలుసుకునేందుకు వస్తుంటారు. ఇటువంటి వారు దీర్ఘకాలిక వీసాలు తీసుకుంటుంటారు. ఇలా 199 మంది రాష్ట్రానికి వచ్చినట్లు పోలీసులు నిర్ధారణకు వచ్చారు. మరో 51 మంది వివిధ వీసాలపై వచ్చారు. ఒకరిద్దరు తప్ప వీరంతా తాత్కాలిక, పర్యాటక వీసాలపై వచ్చినవారే. క్రీడాకారులు, పాత్రికేయులు తదితరులకు సార్క్ వీసాలు జారీ చేస్తుంటారు. ఇటువంటివారు రాష్ట్రంలో ఎవరూ లేరు. రాయబార, అధికారిక వీసాలతో వచ్చిన వారు కూడా లేరు.
ఎదురవుతున్న సవాళ్లివే...: తాత్కాలిక వీసాలపై వచ్చిన వారిని గుర్తించి వెనక్కు పంపేందుకు పోలీసులు రంగంలోకి దిగగా... ఇక్కడే వారికి కొన్ని సవాళ్లు ఎదురవుతున్నాయి. విశ్వసనీయ సమాచారం ప్రకారం వారిలో కొంతమంది ఆచూకీ లభించడంలేదు. గడువులోగా గుర్తిస్తామని పోలీసులు చెబుతున్నారు. ఇంకా కొంతమంది విషయంలో ఎలాంటి నిర్ణయం తీసుకోవాలన్న దానిపై స్పష్టత రావడంలేదు. ఉదాహరణకు హైదరాబాద్‌లోని హుమాయున్‌నగర్‌కు చెందిన హబీబున్నీసా భర్తతో కలిసి చాలాకాలం క్రితమే పాకిస్థాన్ వెళ్లిపోయారు. ఆ తర్వాత ఇద్దరూ పాకిస్థాన్ పౌరసత్వం తీసుకున్నారు. కొంతకాలానికి ఇద్దరూ హైదరాబాద్‌ం తిరిగి వచ్చారు. ఇక్కడున్నప్పుడే ఆమె భర్త చనిపోయారు. ఆమె ప్రతి ఏడాదీ తన వీసా గడువును పొడిగించుకుంటూ వస్తున్నారు. తనకు భారత పౌరసత్వం ఇవ్వాలని దరఖాస్తు చేసుకోగా ప్రభుత్వం తిరస్కరించింది. చట్టపరంగా ఇంకా అమె పాకిస్థాన్ దేశస్థురాలే. వృద్ధురాలైన ఆమె విషయంలో ఏ నిర్ణయం తీసుకోవాలన్న దానిపై అధికారులు తేల్చుకోలేకపోతున్నారు. అలానే యూఏఈలో పనిచేస్తున్న హైదరాబాద్ మహిళ, పాకిస్థాన్ యువకుడు పెళ్లి చేసుకున్నారు. వారికి కుమారుడు జన్మించాడు. ఆ తర్వాత ఆ యువతి తన కుమారుడిని తీసుకొని హైదరాబాద్ రాగా భర్త నేపాల్ మీదుగా తప్పుడు ధ్రువపత్రాలతో దేశంలోకి చొరబడి భార్యతో కలిసి కిషన్‌బాగ్‌లో ఉంటున్నాడని అధికారులు గుర్తించారు. తప్పుడు పత్రాలతో దేశంలోకి వచ్చిన ఆ యువకుడిని అరెస్టు చేసి జైలుకు తరలించారు. ప్రస్తుతం అతడు బెయిల్‌పై ఉన్నాడు. విషయం న్యాయస్థానంలో ఉండటంతో ఈ యువకుడి విషయంలో ఎలాంటి నిర్ణయం తీసుకోవాలన్న దానిపై అధికారులు మల్లగుల్లాలు పడుతున్నారు. ఇలాంటి కేసులే మరికొన్ని ఉన్నాయని అధికారులు చెబుతున్నారు.

## మీకు డబ్బున్న వాళ్లే కనిపిస్తారా?: పేర్ని నాని

జనసేన అధినేత, ఏపీ ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్, హోంమంత్రి వంగలపూడి అనితపై వైసీపీ సీనియర్ నేత, మాజీ మంత్రి పేర్ని నాని మరోసారి ధ్వజమెత్తారు. తాడేపల్లిలోని వైసీపీ కేంద్ర కార్యాలయంలో శుక్రవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. పవన్ కల్యాణ్ ప్రాతినిధ్యం వహిస్తున్న పిఠాపురంలో దళితులను వెలివేస్తే ఆయన అస్సలు పట్టించుకోలేదని విమర్శించారు. దళితురాలైన హోంమంత్రి అనిత సైతం ఆ వైపు కన్నెత్తి చూడలేదని పేర్ని అన్నారు. వీరయ్య చౌదరిని మద్యం గొడవల్లో చంపేస్తే హోంమంత్రి అక్కడకు పరిగెత్తారని అన్నారు. మీకు డబ్బున్నవారే కనిపిస్తారా, సామాన్యులు, దళితులను పట్టించుకోరా అంటూ నిలదీశారు. గతంలో తమ ప్రభుత్వ హయాంలో చేసిన అప్పులపై విష ప్రచారం చేశారని, ఎల్లో మీడియా, చంద్రబాబు, పవన్ కల్యాణ్, పురందేశ్వరి నానా యాగీ చేశారని అన్నారు. ఇప్పుడు చంద్రబాబు లక్షా 3 వేల కోట్ల అప్పు నేరుగా తెచ్చారని అన్నారు. రూ.44 వేల కోట్లను కార్పొరేషన్ల ద్వారా అప్పు తెచ్చారని అన్నారు. ఒక లక్షా 47 వేల కోట్లకు పైగా అప్పులు చేశారని అన్నారు. జగన్ హయాంలో చేసిన అప్పులతో పోర్టులు, గ్రామ, వార్డు సచివాలయ భవనాలు, ఆర్బీకే భవనాల నిర్మాణం, పాఠశాలల అభివృద్ధి ఇలా అనేక రూపాల్లో కనిపిస్తున్నాయన్నారు. జగన్ ఖర్చు చేసిన ప్రతి రూపాయికి లెక్క ఉందని కానీ చంద్రబాబు చేస్తున్న అప్పులు ఏం చేస్తున్నారో చెప్పడం కూడా లేదన్నారు. ఎన్నికలకు ముందు ఉత్తరకుమార ప్రగల్భాలు పలికిన చంద్రబాబు.. ఇప్పుడు సంక్షేమ పథకాలు ఎలా ఇవ్వాలో అర్థం కావడం లేదంటున్నారన్నారు. ఏపీలో కూటమి సర్కార్‌కి బిల్డప్ ఎక్కువ, బిజినెస్ తక్కువ అంటూ పేర్ని ఎద్దేవా చేశారు.

## నీళ్లు ఆపేస్తే మోదీ శ్వాస ఆపేస్తాం..

- మొదటి పేజి తరువాయి
లష్కరే తోయిబా చీఫ్ హాఫీజ్ సయీద్ సంచలన వ్యాఖ్యలు చేశాడు. పాకిస్థాన్ రాజధాని ఇస్లామాబాద్‌లో జరిగిన సభలో అతడు ఈ తీవ్ర వ్యాఖ్యలు చేశాడు. పాకిస్థాన్‌కు నీళ్లు ఆపుతారా, మీ ఊపిరి ఆపేస్తాం జాగ్రత్త అంటూ హాఫీజ్ సయీద్ భారత ప్రధానమంత్రి నరేంద్ర మోదీని ఉద్దేశించి హెచ్చరించాడు. సింధూ నదిలో నీళ్లకు బదులు మీ రక్తం పారిస్తామని సంచలన వ్యాఖ్యలు చేశాడు. మేం బంగ్లాదేశ్‌ను విడదీశామని ఢాకాలో నిలబడి చెబుతున్నారా? అని మోదీపై ధ్వజమెత్తాడు. ఇందుకోసం నువ్వూ రక్తం ఇచ్చావని చెబుతున్నావ్ కదా అంటూ తీవ్ర విమర్శలు గుప్పించాడు. మేం మౌనంగా ఉండేది లేదని, నువ్వు అంటే మేమూ అంటామని హాఫీజ్ సయీద్ తీవ్ర హెచ్చరికలు జారీ చేశాడు. కశ్మీర్‌లో డ్యాం కట్టి పాకిస్థాన్‌కు నీళ్లు ఆపుతారా, మేం ఊరుకుంటామని అనుకుంటున్నారా? అని మండిపడ్డాడు.

## నలుగురు కాదు... విజయవాడలో 10 మంది ఉగ్రవాదులు?

వారి కార్యకలాపాలను నిశితంగా పరిశీలిస్తున్నారు. సుమారు రెండు నెలల క్రితం, కేంద్ర నిఘా వర్గాలు నలుగురు అనుమానిత సిమి సానుభూతిపరులకు సంబంధించిన వివరాలను విజయవాడ పోలీసు కమిషనరేట్ అధికారులకు అందించినట్లు విశ్వసనీయ వర్గాల ద్వారా తెలుస్తోంది. ఈ సమాచారాన్ని అందుకున్న స్థానిక పోలీసులు, తమదైన శైలిలో దర్యాప్తును ముమ్మరం చేసి, మరో ఆరుగురు అనుమానితులను గుర్తించినట్లు సమాచారం. దీంతో మొత్తం పది మంది వ్యక్తుల కదలికలపై నిఘా వ్యవస్థను కేంద్రీకరించారు. పోలీసుల ప్రాథమిక విచారణలో ఈ పది మంది అనుమానితులు నగరంలోని గొల్లపూడి, అశోక్ నగర్, లబ్బీపేట వంటి ప్రాంతాలలో నివాసం ఉంటున్నారని, వివిధ రకాల పనులు చేసుకుంటూ జీవనం సాగిస్తున్నారని గుర్తించినట్లు తెలిసింది. అయితే, ఇప్పటివరకూ వీరి నుంచి ఎలాంటి చట్టవ్యతిరేక లేదా అనుమానాస్పద కార్యకలాపాలు తమ దృష్టికి రాలేదని, అయినప్పటికీ వీరిపై నిఘాను నిరంతరం కొనసాగిస్తున్నామని పోలీసు ఉన్నతాధికారులు చెబుతున్నారు. గతంలో విజయవాడ నగరం మావోయిస్టులకు సైతం కీలకమైన షెల్టర్ జోన్‌గా నిలిచిన అనుభవాలున్నాయి. ఈ నేపథ్యంలో, తాజా సమాచారంతో భద్రతా యంత్రాంగం మరింత అప్రమత్తంగా వ్యవహరిస్తోంది. ఎలాంటి అవాంఛనీయ ఘటనలకు తావులేకుండా అన్ని జాగ్రత్త చర్యలు తీసుకుంటున్నట్లు అధికారులు పేర్కొంటున్నారు. పరిస్థితిని నిశితంగా గమనిస్తున్నామని, అనుమానితులపై నిఘా కొనసాగుతుందని వారు స్పష్టం చేశారు.

## కోనసీమ జిల్లాలో... సీబీఐ అధికారులం అంటూ రూ.30 లక్షలకు టోకరా

- మొదటి పేజి తరువాయి
ఈ లావాదేవీని సైబర్ నేరగాళ్లు పసిగట్టారు. అనంతరం, వారు సదరు మహిళ వ్యక్తిగత వివరాలు సేకరించారు. ఆ తర్వాత, ఆమెకు ఫోన్ చేసి తాము సీబీఐ అధికారులమని పరిచయం చేసుకున్నారు. ఓ కేసు విషయంలో ఆమె ప్రమేయం ఉందని, తీవ్రమైన పరిణామాలు ఎదుర్కోవాల్సి వస్తుందని నమ్మబలికారు. అంతటితో ఆగకుండా, ఆమెకు వీడియో కాల్ చేసి, తాము చెప్పినట్లు డబ్బు ఇవ్వకపోతే ఆమె కుమారులను హతమారుస్తామని తీవ్రంగా బెదిరించారు. ఊహించని ఈ పరిణామంతో తీవ్ర భయాందోళనకు గురైన బాధితురాలు, వారు చెప్పిన సూచనల మేరకు ఆన్‌లైన్ ద్వారా విడతలవారీగా రూ.30 లక్షల మొత్తాన్ని వారు సూచించిన బ్యాంకు ఖాతాలకు బదిలీ చేశారు. డబ్బు మొత్తం బదిలీ చేసిన తర్వాత, అనుమానం వచ్చి ఆరా తీయగా తాను మోసపోయానని బాధితురాలు ఆలస్యంగా గ్రహించారు. వెంటనే తేరుకుని, జరిగిన మోసంపై కొత్తపేట పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. బాధితురాలి ఫిర్యాదు ఆధారంగా కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు ముమ్మరం చేశారు. సైబర్ నేరగాళ్లు ఉపయోగించిన ఫోన్ నంబర్లు, బ్యాంకు ఖాతాల వివరాల ఆధారంగా నిందితులను గుర్తించే పనిలో నిమగ్నమయ్యారు. ఇలాంటి మోసాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, గుర్తుతెలియని వ్యక్తులు ఫోన్ చేసి బెదిరిస్తే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని అధికారులు సూచిస్తున్నారు.

## మంత్రివర్గ విస్తరణపై చర్చలు సాగుతున్నాయని వెల్లడి

తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం కొలువుదీరి పలు నెలలు గడుస్తున్నా, మంత్రివర్గ విస్తరణ వ్యవహారం మాత్రం ఇంకా కొలిక్కి రాలేదు. పూర్తిస్థాయి కేబినెట్ ఏర్పాటులో జాప్యం కొనసాగుతుండటంతో పార్టీ శ్రేణుల్లోనూ, పదవులు ఆశిస్తున్న నేతల్లోనూ తీవ్ర ఉత్కంఠ నెలకొంది. గతంలో విస్తరణకు ముహూర్తం ఖరారైందన్న ఊహాగానాలు వినిపించినా, చివరి నిమిషంలో ప్రక్రియ నిలిచిపోవడంతో ఆశావహుల్లో నిరీక్షణ తప్పడం లేదు. ఈ నేపథ్యంలో, టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్ తాజాగా కేబినెట్ విస్తరణ అంశంపై కీలక వ్యాఖ్యలు చేశారు. హైదరాబాద్‌లో జరిగిన ఓ కార్యక్రమంలో మీడియాతో మాట్లాడుతూ, మంత్రివర్గ విస్తరణపై చర్చలు కొనసాగుతున్నాయని తెలిపారు. ఇది పూర్తిగా ముఖ్యమంత్రి, ఏఐసీసీ అధిష్ఠానం పరిధిలోని అంశమని స్పష్టం చేశారు. ప్రస్తుతం కేబినెట్‌లో ఆరు స్థానాలు ఖాళీగా ఉన్నాయని, అయితే ఆ పదవులను ఆశిస్తున్న వారి సంఖ్య ఎక్కువగా ఉండటమే ఈ జాప్యానికి ప్రధాన కారణమని అన్నారు. విస్తరణ సమయంలో అనేక సమీకరణాలను పరిగణనలోకి తీసుకోవాల్సి ఉంటుందని, కులగణన ఫలితాలకు అనుగుణంగా విస్తరణ జరగాలని అభిప్రాయపడ్డారు.

## అభివృద్ధి, సంక్షేమాన్ని ప్రపంచానికి చాటి చెప్పాం

- మొదటి పేజి తరువాయి
విడిపోయినప్పుడు నాటి ప్రధాని నెహ్రూ అలీన విధానంతో దిశా నిర్దేశం చేశారు. ప్రస్తుతం ప్రపంచవ్యాప్తంగా ఆర్థిక, రాజకీయ, సామాజిక అసమానతలు పెరిగి ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. ఈ నేపథ్యంలో అహింస, సత్యం, సామాజిక న్యాయం అనే మూడు ప్రాథమిక మూల సిద్ధాంతాలతో ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే, లోక్‌సభలో ప్రధాన ప్రతిపక్ష నేత రాహుల్‌గాంధీల నాయకత్వంలో కాంగ్రెస్ పార్టీ భారత్ సమ్మిట్ ద్వారా మరోసారి దిశా నిర్దేశం చేస్తోంది. శాంతి, ప్రగతి కాముకులు, ప్రపంచ న్యాయం కోరుకునే వారు చర్చల్లో పాల్గొన్నారు. తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా నిర్వహిస్తున్న ఈ సదస్సు చరిత్రలో నిలిచిపోతుంది. అభివృద్ధి, సంక్షేమం, సామాజిక న్యాయాన్ని మేళవించి కాంగ్రెస్ మూల సిద్ధాంతాలను ముందుకు తీసుకెళుతున్న విధానాన్ని ప్రపంచ ప్రతినిధులకు వివరించగా వారు సంతోషం వ్యక్తంచేశారు. దేశానికే ఆదర్శంగా నిలవబోతున్న తెలంగాణలో పెట్టుబడులు పెట్టాలని వారిని కోరాం. శాంతి, అహింసా మార్గంలో గ్లోబల్ జస్టిస్ సాధనకు కాంగ్రెస్‌తో కలిసి రావాలని పిలుపునిచ్చాం" అని వివరించారు. సల్మాన్‌ఖుర్షీద్ మాట్లాడుతూ... "పెట్టుబడులను ఆకర్షించడానికి భారత్ సమ్మిట్ ఏర్పాటు చేయాలనేది తెలంగాణ ప్రభుత్వ వినూత్న ఆలోచన. ఇప్పటికే దేశ, విదేశాల నుంచి తెలంగాణకు పెట్టుబడులు వస్తున్నాయి. మరిన్ని రావాలని ఆకాంక్షిస్తున్నాం" అని అన్నారు.

CK చంద్ర కాంత్ NEWS తెలుగు దినపత్రిక


# ఫామ్ పాండ్స్ ద్వారా భూగర్భ జలాల అభివృద్ధితో పాటు రైతులు ఆర్థికంగా అభివృద్ధి చెందవచ్చు.

**జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్.**



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్ ),ఏప్రిల్ 25,**వ్యవసాయ భూముల్లో ఫామ్ పౌండ్స్ నిర్మాణాల ద్వారా భూగర్భ జలాల అభివృద్ధితోపాటు రైతులు ఆర్థికంగా అభివృద్ధి చెందవచ్చు అని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ అన్నారు. శుక్రవారం చంద్రుగొండ పర్యటనలో భాగంగా స్థానికంగా ఉపాధి హామీ పథకం లో రైతు చేపల మడుగు తిరుపతి వ్యవసాయ క్షేత్రంలో 20/20 విస్తీర్ణంలో సుమారు రెండు లక్షల 25 వేల రూపాయల అంచనా వ్యయంతో నిర్మిస్తున్న ఫామ్ పాండ్ నిర్మాణ పనులను కలెక్టర్ పరిశీలించి తగు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి రైతు తన వ్యవసాయ క్షేత్రంలో ఈ ఫామ్ పౌండ్ నిర్మాణాలు కచ్చితంగా చేపట్టాలని దీని ద్వారా భూగర్భ జలాలు అభివృద్ధి చెందుతాయి అన్నారు. ఈ ఫామ్ పాండ్ లద్వారా చేపల పెంపకం చేపట్టి రైతులు ఆర్థికంగా అభివృద్ధి చెందవచ్చు అన్నారు. ఉపాధి హామీ పథకం ద్వారా రైతులకు కల్పిస్తున్న ఈ అవకాశాన్ని అందరూ సద్వినియోగం పరుచుకోవాలని కలెక్టర్ సూచించారు. రైతులు ఒక్క పంట పైనే ఆధారపడకుండా అంతర పంటగా చేపల పెంపకం, మునగ, అజోల్ల వంటివి సాగు చేయడం ద్వారా ఆర్థికంగా అభివృద్ధి చెందవచ్చు అని అన్నారు.

అనంతరం కలెక్టర్ చేపలమడుగు నాగేంద్ర బాబు అనే రైతు ఉపాధి హామీ పథకం ద్వారా ఒక ఎకరంలో సాగు చేస్తున్న మునగ సాగును పరిశీలించి మునగ సాగు చేయడానికి ముందుకు వచ్చినందుకు రైతుని అభినందించారు . ఈ సందర్భంగా కలెక్టర్ రైతుకు మునగ సాగు లో తీసుకోవలసిన జాగ్రత్తలు మరియు పద్ధతులు గురించి వివరించారు. ఉపాధి హామీ పథకం ద్వారా ఎకరం పొలంలో 1000 మొక్కలను నాటినట్లు ఆయన తెలిపారు. మునగ మొక్కలు నిటారుగా పెరగడం ద్వారా గాలి దుమ్ము వంటి సమయాల్లో మొక్కలు విరిగిపోయే అవకాశం ఉందని కాబట్టి చిన్న ముక్కలుగా ఉన్నప్పుడే తలవిరుపు చేపట్టాలని రైతుకు సూచించారు. మునగ సాగు వలన వచ్చే లాభాలను గురించి వివరించారు. మునగాకు పౌడర్ ద్వారా లాభాలు ఆర్జించవచ్చని రైతులకు తెలిపారు.మునగ సాగు చాలా లాభసాటి మరియు పర్యావరణ అనుకూలమైన పంట అని అన్నారు.మునగ ఆకులు, కాయలు, విత్తనాలు, పూలు మరియు వేర్లు అన్నింటిలోనూ పోషకాలు సమృద్ధిగా ఉంటాయన్నారు. ఇది చిన్న, సన్నకారు రైతులందరికీ ఒక మంచి ఆదాయ మార్గం, ఎందుకంటే దీనికి తక్కువ నీరు మరియు కూలీల అవసరం ఉంటుందని,అంతేకాకుండా, ఎరువులు, పురుగు మందులు కూడా ఎక్కువగా వాడాల్సిన అవసరం ఉండదు. తక్కువ విస్తీర్ణంలో సాగు చేసుకుంటారు కాబట్టి , కాయలను సులభంగా, తకువ కాలంలోనే స్థానిక మారెట్లకు తరలించవచ్చు అని కలెక్టర్ తెలిపారు.

ఈ పరిశీలనలో కలెక్టర్ వెంట చంద్రుగొండ తాసిల్దార్ సంధ్యారాణి, ఎంపీడీవో అశోక్ మరియు సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## సింగరేణి ఆధ్వర్యంలో రాజుపేట లో ఉచిత వైద్య శిబిరాన్ని సద్వినియోగ పరచుకోండి.

- ఏరియా అధికార ప్రతినిధి ఎస్ రమేష్ విజ్ఞప్తి



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),ఏప్రిల్ 25,**శనివారం ఏడున్నర గంటలకు మణుగూరు మున్సిపాలిటీ పరిధిలోని రాజుపేట ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో సింగరేణి వైద్య విభాగం మరియు సింగరేణి సేవా సమితి సంయుక్త నిర్వహణలో నిర్వహించనున్న ఉచిత వైద్య శిబిరాన్ని రాజుపేట మరియు పీకే - 1 సెంటర్ ఏరియా ప్రజలు సద్వినియోగపరుచుకోవాలని మణుగూరు ఏరియా అధికార ప్రతినిధి ఎస్ రమేష్ ప్రజలను విజ్ఞప్తి చేశారు. శుక్రవారం ఒక ప్రకటన విడుదల చేస్తూ సింగరేణి సామాజిక బాధ్యతలో భాగంగా సింగరేణి భూ నిర్వాసిత ప్రభావిత గ్రామాలలో సింగరేణి ఉచిత వైద్య శిబిరాలు నిర్వహిస్తోందని అందులో భాగంగానే రాజుపేట లో కూడా ఉచిత వైద్య శిబిరం నిర్వహించనున్నామని సింగరేణి ఏరియా హాస్పిటల్ వైద్యులచే వైద్య నిర్ధారణ పరీక్షలు నిర్వహించి అవసరం ఉన్నవారికి ఉచితంగా మందులు అందజేయనున్నట్లు వారు తెలిపారు. సీజనల్ వ్యాధులపై కూడా ప్రజలకు అవగాహన కల్పిస్తారని ఆయన తెలిపారు.

## బైక్ అదుపుతప్పి చెట్టును ఢీకొని వ్యక్తి మృతి





**ఏప్రిల్ 25 (సి కె న్యూస్) చేగుంట:** గురువారం 24. 04 .2025 నాడు మధ్యాహ్నం ఒకటిన్నర గంటల సమయం లో మృతుడు దూదేకుల గఫర్, వయస్సు 40 సంవత్సరాలు, తండ్రి మదర్ సాబ్, కులము ముస్లిం , వృత్తి కూలి పని, గ్రామం దొంగల ధర్మారం, రామయంపేట మండలం, జిల్లా మెదక్, తన అన్న బైకు పై పులిమామిడి నుండి దౌల్తాబాద్ కు వెళ్లి డీజిల్ తీసుకొని ధర్మారం వస్తుండగా మార్గమధ్యలో పులిమామిడి గ్రామ శివారులో మూలమలుపు వద్దకు రాగ తన యొక్క బైక్ అదుపుతప్పి రోడ్డు పక్కన గల చెట్టుకు ఢీకొట్టగా, గపర్, మూతికి ముక్కుకు చాతికి బలమైన గాయంతో రక్త గాయాలు కాగా అంబులెన్స్ లో రామయంపేట ఆసుపత్రికి తరలించగా అక్కడ డాక్టర్ పరీక్షించి అప్పటికే, మరణించడని వారికి తెలిపినాడు ఇట్టి విషయంలో మృతుని భార్య అయిన దూదేకుల సల్మా, వయసు 39 సంవత్సరములు, వారి ఫిర్యాదు మేరకు,

జి చైతన్య కుమార్ రెడ్డి సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ చేగుంట పిఎస్ కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు,

## వరంగల్ బహిరంగ సభను విజయవంతం చేయాలి.

- పెద్ద ఎత్తున తరలి రావాలి.
- (మండల పార్టీ అధ్యక్షులు తుమ్మల వెంకట్ రెడ్డి).



**సి కె న్యూస్ వలిగొండ మండలం ప్రతినిధి బాలరాజు ఏప్రిల్ 25.**

ఈనెల 27న ఆదివారం రోజున బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో వరంగల్ లో నిర్వహించనున్న భారీ బహిరంగ సభకు లక్షలాది ప్రజలు విచ్చేసి విజయవంతం చేయాలని కోరిన వలిగొండ మండల పార్టీ అధ్యక్షులు తుమ్మల వెంకట్ రెడ్డి బిఆర్ఎస్ పార్టీ ఏర్పడి 24 సంవత్సరాలు పూర్తి చేసుకుని 25వ వసంతంలో వస్తున్న సందర్భంగా మన ప్రియతమ నాయకులు భారత రాష్ట్ర సమితి వ్యవస్థాపక అధ్యక్షులు మాజీ ముఖ్యమంత్రివర్యులు కేసీఆర్ గారి ఆధ్వర్యంలో రజతోత్సవవేడుకలను ఘనంగా నిర్వహించడం జరుగుతుంది వలిగొండ మండలంలోని అన్ని గ్రామాలలో ఉదయం 9. గంటలకుపార్టీ జెండా ఆవిష్కరణ చేసి బయలుదేరవలసిందిగా కోరడం జరిగింది ఈ కార్యక్రమానికి భువనగిరి నియోజకవర్గ అభివృద్ధి ప్రదాత మాజీ ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో వలిగొండ మండలం నుంచి నాయకులు కార్యకర్తలు అభిమానులు పెద్ద ఎత్తున స్వచ్ఛందంగా పాల్గొని విజయవంతం చేయాలని తెలిపారు.

# రాజకీయాల్లోకి బాలయోగి...!

**-త్వరలోనే ప్రధాన పార్టీలోకి.**
**-పార్టీ పెద్దల సమక్షంలో చేరిక.**
**-విద్యావేత్తగా, జర్నలిస్టుగా సుదీర్ఘ అనుభవం.**
**-30 ఏళ్ల పాటు క్రీడా సేవలు.**
**-జిల్లాలో పెద్ద ఎత్తున పరిచయాలు.**
**-బాలయోగి చేరిక పార్టీకి మేలు.**



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్ ),ఏప్రిల్ 25,**విద్యావేత్తగా, జర్నలిస్టుగా, క్రీడ నిర్వాహకుడిగా సుదీర్ఘ అనుభవం కలిగిన భద్రాచలంకు చెందిన తోటమల్ల బాలయోగి రాజకీయ రంగ ప్రవేశం చేస్తున్నట్లు వినికిడి. భద్రాచలాని కి చెందిన పార్టీకి చెందిన సీనియర్ నేత ఆశీస్సులతో త్వరలోనే ఓ ప్రధాన పార్టీలో చేరేందు కు సమాలోచనలు జరుపుతున్నట్లు తెలిసింది. జిల్లా వ్యాప్తంగా పెద్ద ఎత్తున అన్ని వర్గాల ప్రజలతో ఆయనకు సంబంధాలు ఉన్నాయి. చక్కని పరిచయాలు కలిగిన బాలయోగి చేరికతో ఆ పార్టీ మరింత బలోపేతం కావడం ఖాయంగా స్పష్టమవుతోంది. పార్టీ పెద్దల సమక్షంలోనే బాలయోగి పార్టీలో చేరనున్నట్లు ప్రచారంలో ఉంది.

**బాలయోగి రాజకీయ రంగ ప్రవేశం :**

భద్రాచలం పట్టణానికి చెందిన తోటమల్ల బాలయోగి జిల్లా వాసులకు సుపరిచితులు. లెక్చరర్ గా, ప్రిన్సిపాల్ గా దాదాపు పాతికేళ్ల పాటు పని చేశారు. ఇతని వద్ద చదువుకున్న విద్యార్థిని,విద్యార్థులు రాష్ట్ర వ్యాప్తంగా పెద్ద ఎత్తున ఉన్నారు. పలు ప్రధాన దినపత్రికల్లో పాత్రికేయునిగా కూడా సుదీర్ఘ కాలం పాటు పనిచేయడంతో జిల్లా వ్యాప్తంగా బాలయోగికి చక్కని పరిచయాలు ఉన్నాయి. తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్ టీజేఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శిగా కూడా పనిచేశారు. మరోవైపు మన్యంలో మూడు దశాబ్దాల పాటు క్రీడా ప్రగతికి కూడా బాలయోగి పాటుపడ్డారు.నెహ్రూ కప్ క్రికెట్ వ్యవస్థాపకునిగా 1994 నుంచి భద్రాచలం పట్టణంలో నెహ్రూ కప్ క్రికెట్ అంతరాష్ట్ర క్రికెట్ పోటీల నిర్వహణ ద్వారా వేలాదిమంది యువతి, యువకులు క్రికెట్ లో నైపుణ్యం సాధించేందుకు దోహదపడ్డారు. ఆచార్య ఎడ్యుకేషన్ ట్రస్ట్ ద్వారా ఉత్తమ ఉపాధ్యాయులకు అవార్డులు ఇవ్వడం, విద్యలో ప్రతిభ చాటుతున్న పిల్లలకు ప్రోత్సాహకాలు అందించి తనదైన శైలిలో సేవ చేస్తున్నారు. భద్రాచలం ప్రభుత్వ డిగ్రీ కళాశాల పూర్వ విద్యార్థుల సంఘం ప్రధాన కార్యదర్శిగా పనిచేస్తూ కళాశాల విద్యా ప్రగతికి పాటుపడుతున్నారు. మలిదశ తెలంగాణ ఉద్యమంలో కూడా బాలయోగి చురుకుగా పాల్గొన్నారు.ఆయన పాటల రచయిత. గాయకుడు కూడా. ఏజెన్సీలో అల్లూరి సీతారామరాజు ఏకపాత్రాభినయం ప్రదర్శనలు కూడా ఇచ్చిన కళాకారులు కూడా. పలు లఘు చిత్రాల్లో కూడా నటించారు.

**ప్రాథమిక విద్య నుంచే విద్యార్థి సంఘం నేతగా ...**

తోటమళ్ళ బాలయోగి ప్రాథమిక విద్యాభ్యాసం ఆలుబాక వెంకటాపురం మండలంలో సాగింది.6 నుంచి 10 వరకు భద్రాచలం కొర్రాజుల గుట్ట స్కూల్లో చదువుకున్నారు. ఇంటర్, డిగ్రీ భద్రాచలం ప్రభుత్వ కళాశాలలో చదువుకున్నారు. పోస్ట్ గ్రాడ్యుయేషన్ గుంటూరు నాగార్జున యూనివర్సిటీలో చదువుకున్నారు. డిగ్రీ,పీజీలో బాలయోగి చదువులో ప్రథమ శ్రేణిలో నిలిచి బంగారు పతకం స్వీకరించారు. ఇప్పటికీ బాలయోగిని గోల్డ్ మెడలిస్టు బాలయోగి అని పిలుస్తుండటం గమనార్హం. పాఠశాల స్థాయినుంచే బాలయోగి విద్యార్థి సంఘం నేతగా ఎదిగారు. కొర్రాజుల గుట్ట స్కూల్ ఎన్నికల్లో స్కూల్ లీడర్ గా గెలిచి చిన్నప్పుడే తన ప్రతిభా పాటవాలు చాటారు.1990లో కల్చరల్ సెక్రటరీగా, 1991లో జనరల్ సెక్రెటరీగా 1992 లో భద్రాచలం కొర్రాజుల గుట్ట స్కూల్లో ఎస్.పి.ఎల్ గా బ్యాలెట్ ఎన్నికల్లో గెలుపొందారు. ఇంటర్, డిగ్రీలో ఏఐఎస్ఎఫ్ విద్యార్థి సంఘంలో కీలక నేతగా పనిచేశారు. 2013 స్థానిక సంస్థల ఎన్నికల్లో భద్రాచలం జడ్పిటిసి స్థానం ఎస్సీ జనరల్ కి రిజర్వుడు కాగా బాలయోగి టిడిపి నుంచి టికెట్ ఆశించి నామినేషన్ వేసి బీఫామ్ రాకపోవటంతో ఆ ఎన్నిక నుంచి వైదొలిగారు.

**చర్ల నుంచి లెక్చరర్ గా ప్రస్థానం ...**

తన 23వ ఏటనే చర్ల ప్రభుత్వ జూనియర్ కళాశాలలో చరిత్ర కాంట్రాక్టు లెక్చరర్ గా జాయిన్ అయి 10 ఏళ్లపాటు సేవలు అక్కడ సేవలందించారు. చర్ల కళాశాల విద్యా ప్రగతికి ఎంతగానో పాటు పడ్డారు. భద్రాచలం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మూడు సంవత్సరాల పాటు హిస్టరీ గెస్ట్ లెక్చరర్ గా సేవలు అందించారు.మదర్ తెరిసా డిగ్రీ కళాశాలలో ఏడేళ్ల పాటు హిస్టరీ లెక్చరర్ గా, మూడేళ్ల పాటు ప్రిన్సిపాల్ గా పని చేశారు. ప్రస్తుతం భద్రాచలం గిరిజన గురుకుల కళాశాలలో నాలుగేళ్ల నుంచి చరిత్ర అధ్యాపకునిగా విధులు నిర్వహిస్తున్నారు. భద్రాచలం గురుకుల కళాశాల ప్రగతికి తనదైన శైలిలో పాటుపడ్డారు. బాలయోగి నాన్న తోటమల్ల వెంకట మాస్టర్ రిటైర్డ్ ప్రభుత్వ హెడ్మాస్టర్. భద్రాచల నియోజకవర్గంలోని భద్రాచలం, చర్ల, వెంకటాపురం, వాజేడు తదితర మండలాల్లో టీచరుగా పని చేశారు. ఏజెన్సీ ప్రజలతో వారి నాన్నకు చక్కని సంబంధాలు కలిగి ఉన్నాయి. పెద్ద సోదరుడు తోటమల్ల రమేష్ బాబు పాత్రికేయుగా పనిచేయడంతో తనకు కూడా పెద్ద ఎత్తున ఏజెన్సీ ప్రజలతో పరిచయాలు కలిగి ఉన్నాయి. మరో సోదరుడు తోటమల్ల సురేష్ బాబు ప్రభుత్వ టీచర్. భద్రాచలం ఏజెన్సీ ప్రాంతంలో తనకు కూడా చక్కని పరిచయాలు ఉన్నాయి. ఉపాధ్యాయ యూనియన్ లో కీలక పాత్ర పోషిస్తున్నారు. బాలయోగి సతీమణి శాంతి ప్రియ ఇంగ్లీష్ అధ్యాపకురాలుగా భద్రాచలం గిరిజన గురుకులంలో ఐదేళ్లుగా పనిచేస్తున్నారు

## ట్రైబల్స్ హక్కుల కోసం పోరాడుదాం.మరి మాకు కంచ సంపదని మనం కాపాడుకుందాం.

- కార్పొరేట్,పాలక శక్తుల దాడులను తిప్పికొడదాం.
- ఆల్ ఇండియా ట్రైబల్ ఫోరం ఆధ్వర్యంలో ప్రదర్శన-సదస్సు-భద్రాచలం.





**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),ఏప్రిల్ 25,**అఖిలభారత ట్రైబల్ ఫోరం ఆధ్వర్యంలో అభ్యుదయ గిరిజన సంఘం భవన్ లో జిల్లా స్థాయి సదస్సు జరిగింది. ఈ సదస్సుకు మోకాళ్ళ రమేష్ అధ్యక్షత వహించారు. ఏఐటిఎఫ్ జాతీయ కన్వీనర్ ముక్తి సత్యం ప్రధాన వక్తగా మాట్లాడాడు. రాజ్యాంగంలో-చట్టాలలో గిరిజనులకు ఉన్న హక్కుల అమలు కోసం మరిన్ని హక్కులు, సౌకర్యాలను సాధించుటకు ట్రైబల్స్ అందరినీ ఐక్యం చేసి వాటి అమలు చేయించుటకు ఏఐటిఎఫ్ కృషి చేస్తుందని తెలిపారు. గిరిజన సమూహాల మధ్య ఉన్న తేడాలు లేదా విభేదాలను మిత్ర వైరుధ్యంగానే భావిస్తున్నాం. హిందుత్వ వాదులు, కార్పొరేట్ కంపెనీ యజమానులతో కుమ్మకు అయ్యి అడవిలోని ఖనిజాలం తొ పాటు ఇతర సంపదలను దోచుకుపోతున్నారు. ఎదురు తిరిగితే “కగార్”పేరుతో ఆడ, మగ తేడా లేకుండా పోచపోతలకు దిగుతున్నారు. ఈ దుర్మార్గాలను నిలవరించాలి అంటే ట్రైబల్స్ అందరూ ఐక్యమై గిరిజన ఉద్యమాలను నిర్మించాలని అందకు ఏఐటిఎఫ్ బాధ్యతే తీసుకుంటుందని సత్యం తెలిపారు.

ఏఐటిఎఫ్ రాష్ట్ర కన్వీనర్ సుర్ణపాక నాగేశ్వరరావు మాట్లాడుతూ 2022 అటవీ సంరక్షణ నియమాలను రద్దు చేయాలని బిజెపి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశాడు. గత ప్రభుత్వాలు చేసిన చట్టాలను రద్దు పరచి-కార్పొరేటర్లకు దోచిపెట్టడమే బిజెపి కర్తవ్యం గా ఎంచుకున్నదని 2022 నియమాలను రద్దు చేయకపోతే బిజెపి తగిన మూల్యం చెల్లించుకుంటుందని హెచ్చరించారు.

గిరిజన సంక్షేమ పరిషత్ ( జి ఎస్ పీ) రాష్ట్ర ఉపాధ్యక్షులు ముర్ర వీరభద్రం మాట్లాడుతూ గతంలో కాంగ్రెస్ ప్రభుత్వం కొన్ని తెగలను ఓట్ల కోసం ఎస్టి జాబితాలో చేర్చారని వారిని ఈ జాబితాల నుండి తొలగించాలని తెలిపారు.

ఏఐటిఎఫ్ రాష్ట్ర నాయకులు జి.సక్రు మాట్లాడుతూ గిరిజన తెగల మధ్య ఉన్న మిత్ర వైరుధ్యాలను పరిష్కరించుకుంటూ నే, గిరిజన తెగలకు శత్రువులైన కార్పొరేట్ కంపెనీలకు వ్యతిరేకంగా ఐక్యంగా పోరాడుదాం అని పిలుపునిచ్చాడు.

ఈ కార్యక్రమంలో గిరిజన ఉపాధ్యాయుడు వేట్ల శాంతన్ కుమార్ రెడ్డి, ఏఐటిఎఫ్ రాష్ట్ర నాయకుడు మోకాళ్ళ మురళీకృష్ణ,ఈసం కృష్ణ,ఏఐటిఎఫ్ జిల్లా నాయకులు బుద్రా తదితరులు పాల్గొన్నారు.

ప్రదర్శన: గోదావరి బ్రిడ్జ్ అయ్యప్ప టెంపుల్, బస్టాండు, అంబేద్కర్ సెంటర్ మీదుగా గిరిజన సంఘం భవనం వరకు జరిగింది.

ఈ కార్యక్రమానికి రాష్ట్ర నాయకులు చింత ఉదయ్ చింత రజిత జిల్లా నాయకులు కుంజ భూద్ర, సున్నం భూలక్ష్మి, పెంటన్న ఈసం కృష్ణ, చంద్రకళ, కొట్టెం రాధ, సురేష్...... నాయకత్వం వహించారు.

# కార్మికుల శ్రమతోటే సింగరేణి మనుగడ సాధ్యం.

- సింగరేణి పరిరక్షణ కార్మికుల సంక్షేమం లక్ష్యంగా ఐ ఎన్ టి యు సి పోరాటం.
- ఓసీ-2 గెట్ మీటింగ్ లో ఐ ఎన్ టి యు సి సీనియర్ వైస్ ప్రెసిడెంట్ సి త్యాగరాజన్.



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),ఏప్రిల్ 25,**సింగరేణి కార్మికుల శ్రమ, రక్షణతో కూడిన ఉత్పత్తి సాధన తోటే సింగరేణి మనుగడ సాధ్యమని సంస్థ పరిరక్షణ కార్మికుల సంక్షేమమే లక్ష్యంగా సింగరేణి కోల్ మైన్స్ లేబర్ యూనియన్ ఐ ఎన్ టి యు సి పనిచేస్తోందని ఐ ఎన్ టి యు సి సీనియర్ ఉపాధ్యక్షులు చిన్నయ్య త్యాగరాజన్ అన్నారు. శుక్రవారం ఐ ఎన్ టి యు సి ఏరియా ఉపాధ్యక్షులు వత్సవాయి కృష్ణంరాజు అధ్యక్షతన పీకే ఓసి సెక్షన్ -2 లో జరిగిన మీటింగ్ లో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు ఈ సందర్భంగా కార్మికుల ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ సింగరేణి సంస్థ మనుగడ ప్రశ్నార్థకంగా మారిందని దాని వల్ల వేల కుటుంబాల భవిష్యత్ ప్రమాదంలో పడే అవకాశం ఉందని దక్షిణాది పరిశ్రమల ఆయువుపట్టు ప్రత్యక్షంగా పరోక్షంగా లక్షల మందికి అన్నం పెడుతున్న తల్లి లాంటి సింగరేణి సంస్థను కాపాడుకునే బాధ్యత కార్మికులందరి మీద ఉందన్నారు. 2015 లో మోడీ గవర్నమెంట్ ప్రవేశపెట్టిన బిల్లు ఎంఎండిఆర్ బిల్లు కి మద్దతు తెలిపి, బొగ్గు గనుల ఆక్షన్ లో పాల్గొనకుండా మరియు సింగరేణి సంస్థకి బొగ్గు గనులు రాకుండా ఆనాటి తెలంగాణ ముఖ్యమంత్రి కెసిఆర్ గారు వారి బినామీలకు బొగ్గు బ్లాకులను ఇప్పించి సంస్థ నష్ట పోవడానికి ముఖ్య కారకులని అన్నారు.వాళ్లకు గత అసెంబ్లీ, పార్లమెంటు ఎన్నికల్లో కోల్ బెల్ట్ సింగరేణి ఉద్యోగులు మరియు ప్రజలు బుద్ధి చెప్పినా కూడా సిగ్గు లేకుండా అబద్ధపు ప్రచారాలు చేస్తున్నారని అన్నారు. నాటి ముఖ్యమంత్రి కెసిఆర్ అసెంబ్లీ సాక్షిగా సింగరేణి లో కాంట్రాక్టు కార్మికులు లేరని అంటే కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ఏర్పడ్డాక ముఖ్య మంత్రి వర్యులు రేవంత్ రెడ్డి , ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క , మంత్రి వర్యులు దుద్దిళ్ళ శ్రీధర్ బాబు , పొంగులేటి శ్రీనివాసరెడ్డి , పినపాక శాసనసభ్యులు పాయ వెంకటేశ్వర్లు , ఐ ఎన్ టి యు సి రాష్ట్ర అధ్యక్షులు బి జనక్ ప్రసాద్ కృషి ఫలితంగా సింగరేణి లో ఉన్న 25 వేల కాంట్రాక్టు కార్మికులకు దేశంలో ఎక్కడ లేని విధంగా 5000 రూపాయలు ప్రోత్సాహక బహుమతిగా లాభాల వాటా ఇప్పించామని ఆయన తెలిపారు. అలాగే 9 సంవత్సరాల నుండి పెండింగ్ లో ఉన్న నైని ప్రాజెక్టులో బొగ్గు ఉత్పత్తిని ప్రారంభించడం శుభసూచకమని మిగిలిన పెండింగ్ సమస్యల కూడ పరిష్కరిస్తామని గత వారం సింగరేణి మరియు కార్మికుల భవిష్యత్ దృష్టిలో పెట్టుకొని తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి ఇందన శాఖ మంత్రి వర్యులు భట్టి విక్రమార్కని కలిసి కేంద్రం నిర్వహించే బొగ్గు బ్లాకుల వేలంలో పాల్గొనాలని విజ్ఞప్తి చేశామని ఎల్లవేళలా సింగరేణి సంస్థ మరియు కార్మికుల సంక్షేమం కేవలం ఐ ఎన్ టి యు సి వల్లే సాధ్యం అవుతుందన్నారు, అంతే కాకుండా సింగరేణి కార్మికుల సొంతింటి కల , పేర్బ్ మీద ఐటీ మాఫీ , మారుపేర్ల మార్పు, మెడికల్ బోర్డు సమస్యలు , డంపర్ ఆపరేటర్ల డీ టు సి ప్రమోషన్స్ వంటి అనేక అంశాలను సింగరేణి యాజమాన్యంతో మరియు ప్రభుత్వం తో చర్చిస్తున్నట్టు వాటి సాధన కోసం కృషి చేస్తున్నామని కార్మికుల హర్షద్వానాల మధ్య ప్రకటించారు. అంతే కాకుండా సింగరేణి కేవలం బొగ్గు ఉత్పత్తి కాకుండా మెటల్ మైనింగ్, సౌర విద్యుత్తు, విండ్ పవర్ ఉత్పత్తి వంటి రంగాలలో పాల్గొనడం సింగరేణి సంస్థ బంగారు భవిష్యత్తుకు శుభసూచకం అన్నారు.ఈ సమావేశంలో ఏరియా ఉపాధ్యక్షులు వత్సవాయి కృష్ణంరాజు,సెంట్రల్ నాయకులు బుర్ర వెంకటేశ్వర్లు, బానోత్ కృష్ణ,బ్రాంచ్ సెక్రటరీలు షాబుద్దీన్, షేక్ అబ్దుల్ రవూఫ్, చీఫ్ ఆర్గనైజింగ్ సెక్రటరీ జయరాజ్, ట్రెజరర్ మిద్దేపాక శ్రీనివాసు, ఓసి 2 పిట్ సెక్రటరీ మల్లికార్జున్, జాయింట్ సెక్రటరీలు పుసులూరి రామారావు, సిహెచ్ అశోక్ , గుగులోత్ దశరథ్, జీవరత్నం,రాము మరియు బ్రాంచ్ నాయకులు రామకృష్ణ, సంతోష్ చరణ్, ఎండి ముజాహిద్, ఎస్.కె యాకుబ్ పాషా, సమ్మయ్య, గంగయ్య, భాగం రవి, చెరుకు వెంకటేశ్వర్లు మరియు సేఫ్టీ కమిటీ సభ్యులు, మైన్ వర్క్ కమిటీ సభ్యులు, వర్క్ మెన్ ఇన్స్పెక్టర్లు, కాంట్రాక్ట్ వర్కర్లు, ప్రైవేట్ వెహికల్స్ డ్రైవర్లు తదితరులు అధిక సంఖ్యలో సంఖ్యలో పాల్గొన్నారు .

# తెలంగాణ ఉద్యమకారుల బయోడేటా నమోదు సేకరణ కార్యక్రమం ప్రారంభం.



**సి కె న్యూస్ వలిగొండ మండలం ప్రతినిధి బాలరాజు ఏప్రిల్ 25.**
తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ చీమ శ్రీనివాస్ నాయకత్వంలో సాగుతున్న ఉద్యమకారుల ఆత్మగౌరవం సంక్షేమం ధ్యేయంగా గత ఏడు సంవత్సరాలుగా ఎన్నో వినూత్న కార్యక్రమాలు నిర్వహిస్తూ శుక్రవారం వర్కింగ్ జర్నలిస్ట్ అసోసియేషన్ కార్యాలయంలో తెలంగాణ ఉద్యమకారుల బయోడేటా సేకరణ కార్యక్రమాన్ని మండల అధ్యక్షుడు శ్రీనివాస్ గౌడ్ అధ్యక్షతన ఉమ్మడి నల్గొండ జిల్లా అధ్యక్షులు శీలం స్వామి, యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షుడు గంధమల్ల బాలయ్య ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ తొలి మలిదశ ఉద్యమకారులు ప్రతి ఒక్కరు తమ ఉద్యమ నేపథ్యాన్ని సంబంధించిన ఆధారాలను బయోడేటాగా నింపి ఉద్యమకారుల ఫోరం మండల అధ్యక్షుడు మారగోని శ్రీనివాస్ గౌడ్ కు నేటి నుండి మే 5వ తేదీ లోగా అందజేయాల్సిందిగా పేర్కొన్నారు. తొలి బయోడేటా నమోదు పత్రాన్ని ఉమ్మడి జిల్లా అధ్యక్షురాలు గంధ మల్లమ్మ ఫోరం నాయకులకు సమర్పించారు.
ఈ కార్యక్రమంలో ఉద్యమకారుల ఫోరం జిల్లా ప్రధాన కార్యదర్శి బత్తిని రవీందర్ గౌడ్, కొండూరు సత్తయ్య తదితరులు పాల్గొన్నారు.

# సైనిక దుస్తుల్లో వచ్చి హత్యలు చేయడం పిరికిపం చర్య.

- వేములకొండ కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు ఏర్పుల వెంకటేశం.



**సి కె న్యూస్ న్యూస్ వలిగొండ మండలం ఏప్రిల్ 25.**
ఎరుపుల వెంకటేశం వేములకొండ కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు .మీడియాతో మాట్లాడుతూ "ఇది యుద్ధం కాదు%౫% ఇది మతంపై, మానవత్వంపై, శాంతిపై విరూపమైన దాడి. అమాయక హిందూ పర్యాటకుల్ని లక్ష్యంగా చేసుకొని కాల్చి చంపిన విధానం పైశాచికం. ఉగ్రవాదుల ఈ పాశవిక చర్య మానవ చరిత్రలో మచ్చలేని ముద్రగా నిలవనుంది," అని తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు.
"భారతదేశం శాంతి, సంస్కృతి, సహనానికి నిలయమైన దేశం. ఇలాంటి దాడులు మన విలువలకు సవాళ్లుగా మారుతున్నాయి. ప్రజలంతా ఐక్యంగా నిలబడి ఈ అసూర శక్తుల్ని ఎదుర్కొనాల్సిన సమయం ఆసన్నమైంది. ప్రతి పౌరుడు ఈ ముప్పును సీరియస్‌గా తీసుకోవాలి," అంటూ పిలుపునిచ్చారు.
"పుణ్యభూమిలో శాంతిని ఛిద్రం చేయాలనే కుట్రలు సాగుతున్నాయి. కానీ చీకటికి ఎప్పుడూ వెలుతురు గెలుస్తుంది. భారతీయుల ఐక్యతే చివరికి విజయం సాధించనుంది" అని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ దాడుల్లో సుమారు 30 మంది వరకు మృతిచెందినట్లు, ఎంతోమంది తీవ్రంగా గాయపడినట్లు, ఇంకా కొంతమంది చావుబతుకుల మధ్య పోరాడుతున్నారనీ పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో,"ఉగ్రవాదులపై చర్యలకు ఆర్మీ ఏవిధంగా ముందుకు వెళ్లినా మేమంతా ఆ పరాక్రమానికి అండగా నిలుస్తాం. మానవతా విలువలకు మద్దతుగా, ఉగ్రవాద వ్యతిరేక పోరాటంలో భాగస్వాములమవుతాం," అని స్పష్టం చేశారు."ఇప్పుడు సమయం ఒకటే... ఉగ్రా వాదాన్ని తుడిచిపెట్టాలి. ప్రపంచం మొత్తం కలసి ఈ అసహ్య ఉగ్రవాద ధోరణులకు చెక్ పెట్టాలి. అమాయకుల జీవితాల్ని లక్ష్యంగా చేసుకున్న ఉగ్రవాదులకు మనం తగిన బుద్ధి చెప్పాలి" అని మీడియాతో అన్నారు.

# పెహల్గాం ఘటనపై పలమనేర్ బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో బైక్ ర్యాలీ



**పలమనేరు ఏప్రిల్ 25 సి కే న్యూస్:** నెల 22న పెహల్గాం ఘటనలో 26 మంది అతి కిరాతకంగా ఉగ్రవాదుల చేతిలో చనిపోవడం మనందరికీ తెలిసిందే.

ఈ ఘటనపై, దేశవ్యాప్త నిరసనలు జరుగుతూనే ఉన్నాయి. ఉగ్రవాదులను తుద ముట్టించాలని, పాకిస్తాన్ కు, సరైన బుద్ధి చెప్పాలని, భారతదేశ వ్యాప్తంగా నిరసనల హెూరు హెూరెత్తుతోంది.

ఈరోజు పలమనేరులో, బార్ అసోసియేషన్ పలమనేరు పరిరక్షణ సమితి ఆధ్వర్యంలో, పలమనేరు పట్టణ పురవీధుల గుండా...బైక్ ర్యాలీ నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో, బార్ అసోసియేషన్ అధ్యక్షుడు ఎల్ భాస్కర్ ఆధ్వర్యంలో బైక్ ర్యాలీ నిర్వహించడం జరిగింది.

ఉగ్రవాదులు భారతదేశ ఐక్యతను, అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న ఆర్థిక వ్యవస్థను చిన్నాభిన్నం చేయాలనే ఉద్దేశంతో, ఈ విధమైన కార్యకలాపాలు నిర్వహిస్తున్నదని, దేశమంతా.... ఏకతాటి మీదకి వచ్చి ,ఉగ్రవాదులకు సరైన గుణపాఠం చెప్పాలని ఈ సందర్భంగా పలమనేరు బార్ అసోసియేషన్ మరియు పలమనేర్ పరిరక్షణ సమితి ఆధ్వర్యంలో బైక్ ర్యాలీ నిర్వహించడం జరిగింది.

ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షుడు ఎల్ భాస్కర్, పలమనేర్ పరిరక్షణ సమితి మరియు రిటైర్డ్ మిలటరీ సిద్దయ్య రిటైర్డ్ ఎస్సై నరసింహులు, ఏపీఎన్జీవో ప్రెసిడెంట్ ఆనంద్ బాబు తదితరులు పాల్గొన్నారు.

# సిఐటియు భద్రాచలం పట్టణ కన్వీనర్ గా బండారు శరత్ బాబు....!

**27 మందితో నూతన కమిటీ ఎన్నిక......**



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),ఏప్రిల్ 25,**సిఐటియు భద్రాచలం పట్టణ కన్వీనర్ గా బండారు శరత్ బాబు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. రెండు రోజులపాటు స్థానిక చందర్రావు భవనంలో గోపాలకృష్ణ నగర్ లో జరిగిన సిఐటియు 11వ మహా సభలో 27 మందితో నూతన పట్టణ కమిటీని ఎన్నుకోగా కన్వీనర్ గా బండారు శరత్ బాబును ప్రతినిధులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. విద్యార్థి యువజన సంఘాలలో సుదీర్ఘకాలం పట్టణ డివిజన్ జిల్లా స్థాయిలలో పనిచేసిన శరత్ బాబు నీ సిఐటియు 11వ మహాసభలో సిఐటి పట్టణ కమిటీ సభ్యులుగా ఎంపీ నర్సారెడ్డి ఎర్రంశెట్టి వెంకట రామారావు పారెల్లి సంతోష్ కుమార్ కొలగాని రమేష్ అంబోజిరత్నం నకిరేకంటి నాగరాజు అజయ్ కుమార్ సంద్ర భూపేంద్ర అప్పారి రాములను కోర్ కమిటీ సభ్యులుగా ఎన్నుకోగా పట్టణ కన్వీనర్ గా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా బండారు శరత్ బాబు మాట్లాడుతూ దేశంలో మోడీ అధికారం చేపట్టిన నాటినుండి ఒక్కొక్కటిగా కార్మిక చట్టాలను తుంగలో తొక్కుతూ కార్మిక హక్కులను కాలరాస్తున్నారని అన్నారు. కార్మికుల హక్కుల చట్టాల స్థానంలో కోడ్ లను తీసుకొచ్చే ప్రయత్నం చేస్తున్న నేపథ్యంలో కేంద్రం అవలంబిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా కార్మికుల ఐక్యం చేసి ఉద్యమిస్తామని అన్నారు. సంఘటిత అసంఘటిత కార్మికులను ఐక్యం చేసి పాలకుల విధానాలను ఎండకడతామని స్పష్టం చేశారు. కార్మిక సంఘాలను ఐక్యం చేసి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల విధానాలకు వ్యతిరేకంగా సిఐటియు ఉద్యమిస్తుందని అన్నారు. ఎన్నికల ముందు కాంగ్రెస్ పార్టీ స్కీం వర్కర్లకు ఇచ్చిన హామీలను నిలబెట్టుకునేంతవరకు దశల వారి ఉద్యమాలు చేస్తామని అని సందర్భంగా స్పష్టం చేశారు. భద్రాచలంలో ఇసుక ర్యాంపు లేకపోవడంతో భవన నిర్మాణ కార్మికులు పనులు దొరకక పస్తులు ఉండే పరిస్థితి ఏర్పడుతుందని వెంటనే భద్రాచలం కేంద్రంగా ఇసుక ర్యాంపు నీ ప్రారంభించాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ మహాసభలో జిల్లా అధ్యక్షులు కొలగని బ్రహ్మాచారి నాయకులు గడ్డం స్వామి తో పాటు 150 మంది ప్రతినిధులు హాజరయ్యారు

# ఉగ్రవాద వ్యతిరేక పోరాటంలో ఏకమవుదాం.

- సైనిక దుస్తుల్లో వచ్చి హత్యలు చేయడం పిరికిపందచర్య.
- కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు పులిపలుపుల రాములు గౌడ్ వేములకొండ గ్రామం.



**సి కె న్యూస్ న్యూస్ వలిగొండ మండలం ఏప్రిల్ 25.** కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు పులి పలుపుల రాములు గౌడ్. మీడియాతో మాట్లాడుతూ "ఇది యుద్ధం కాదు%౫% ఇది మతంపై, మానవత్వంపై, శాంతిపై విరూపమైన దాడి. అమాయక హిందూ పర్యాటకుల్ని లక్ష్యంగా చేసుకొని కాల్చి చంపిన విధానం పైశాచికం. ఉగ్రవాదుల ఈ పాశవిక చర్య మానవ చరిత్రలో మచ్చలేని ముద్రగా నిలవనుంది," అని తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. "భారతదేశం శాంతి, సంస్కృతి, సహనానికి నిలయమైన దేశం. ఇలాంటి దాడులు మన విలువలకు సవాళ్లుగా మారుతున్నాయి. ప్రజలంతా ఐక్యంగా నిలబడి ఈ అసూర శక్తుల్ని ఎదుర్కొనాల్సిన సమయం ఆసన్నమైంది. ప్రతి పౌరుడు ఈ ముప్పును సీరియస్‌గా తీసుకోవాలి," అంటూ పిలుపునిచ్చారు.
"పుణ్యభూమిలో శాంతిని ఛిద్రం చేయాలనే కుట్రలు సాగుతున్నాయి. కానీ చీకటికి ఎప్పుడూ వెలుతురు గెలుస్తుంది. భారతీయుల ఐక్యతే చివరికి విజయం సాధించనుంది" అని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ దాడుల్లో సుమారు 30 మంది వరకు మృతిచెందినట్లు, ఎంతోమంది తీవ్రంగా గాయపడినట్లు, ఇంకా కొంతమంది చావుబతుకుల మధ్య పోరాడుతున్నారనీ పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో,
"ఉగ్రవాదులపై చర్యలకు ఆర్మీ ఏవిధంగా ముందుకు వెళ్లినా మేమంతా ఆ పరాక్రమానికి అండగా నిలుస్తాం. మానవతా విలువలకు మద్దతుగా, ఉగ్రవాద వ్యతిరేక పోరాటంలో భాగస్వాములమవుతాం," అని స్పష్టం చేశారు.
"ఇప్పుడు సమయం ఒకటే... ఉగ్రా వాదాన్ని తుడిచిపెట్టాలి. ప్రపంచం మొత్తం కలసి ఈ అసహ్య ఉగ్రవాద ధోరణులకు చెక్ పెట్టాలి. అమాయకుల జీవితాల్ని లక్ష్యంగా చేసుకున్న ఉగ్రవాదులకు మనం తగిన బుద్ధి చెప్పాలి" అని మీడియాతో అన్నారు.

# ఉగ్ర దాడి నిరసిస్తూ జామ మసీద్ ముందు నిరసన తెలిపిన మైనారిటీ నాయకులు



**ఏప్రిల్ 25 ( సీ కే న్యూస్) చేగుంట** :చేగుంట మండల కేంద్రంలో శుక్రవారం నాడు, జమ్మూకాశ్మీర్ రాష్ట్రంలో పర్యాటకులపై ఉగ్రవాదులు జరిపిన దాడిని తాము తీవ్రంగా ఖండిస్తున్నట్లు చేగుంట మండల మైనార్టీ నాయకులు అన్నారు. శుక్రవారం పట్టణ కేంద్రంలోని జామ మసీదు వద్ద కమిటీ అధ్యక్షులు (సదర్ )ఆధ్వర్యంలో ఉగ్ర దాడిని నిరసిస్తూ నిర్వహించిన ర్యాలీ కార్యక్రమంలో పట్టణ మైనారిటీ నాయకులు,ప్రజలు పాల్గొన్నారు, ఈ సందర్భంగా ముస్లిం నాయకులు మాట్లాడుతూ భారతదేశంలో ఐక్యతను దెబ్బతీసేందుకు కొందరు ఉగ్రవాదులు ఇటువంటి దాడులకు పాల్పడుతున్నారని, అటువంటి వారిని ప్రభుత్వం పట్టుకొని కఠినంగా శిక్షించాలని అన్నారు. దాడులు జరగకుండా కేంద్ర ప్రభుత్వం మరింత కఠినమైన చర్యలు చేపట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో మైనార్టీ నాయకులు షకీల్, రహీముద్దీన్, అలీ, అన్వర్, జలీల్, అజీం, నయీమ్, హుసేని, ఇలియాస్, జమీల్, ఖలీల్ ఆరిఫ్,తదితరులు పాల్గొన్నారు.

# వరంగల్ ఎల్కతుర్తి సభాస్థలిని సందర్శన వనమా రాఘవ బృందం.

- ఎంపీ వద్దిరాజు ఆధ్వర్యంలో పర్యటించిన వనమా రాఘవ.
- ఈ నెల 27న జరిగే రజితోత్సవ సభకు భారీ ఎత్తున తరలిరావాలి.
- సభకు హాజరయ్యే ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఏర్పాట్లు.

**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),ఏప్రిల్ 25,** కొత్తగూడెం= ఈ నెల 27వ తేదీన వరంగల్ లోని ఎలుకతుర్తి ప్రాంతంలో జరగనున్న బి ఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి చంద్రశేఖర రావు ఆధ్వర్యంలో జరుగుతున్న పార్టీ రజితోత్సవ బహిరంగ సభాస్థలని రాజ్యసభ సభ్యులు వద్దు రవిచంద్ర ఆధ్వర్యంలో కొత్తగూడెం నియోజకవర్గం టిఆర్ఎస్ పార్టీ నాయకులు వనమా రాఘవేంద్రరావు పరిశీలించారు.బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ డిప్యూటీ లీడర్, రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర భద్రాద్రి కొత్తగూడెం జిల్లా నాయకులతో కలిసి శుక్రవారం మధ్యాహ్నం ఎల్కతుర్తి సభాస్థలిని సందర్శించారు.
బీఆర్ఎస్ రజతోత్సవం సందర్భంగా ఈనెల 27వ తేదీన జరిగే భారీ బహిరంగసభ కోసం కొనసాగుతున్న పనులను మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి, ఎమ్మెల్సీలు తక్కళ్లపల్లి రవీందర్ రావు, పోచంపల్లి శ్రీనివాస్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యేలు దాస్యం వినయ్ భాస్కర్లు పర్యవేక్షిస్తున్నారు., జిల్లాలోని అన్ని నియోజకవర్గాల నుంచి సభకు వాహనాలు వచ్చే మార్గం,వాటిని నిలిపి ఉంచే స్థలం,అనంతరం తిరిగి వెళ్లే రోడ్డు వివరాలను ఎంపీ రవిచంద్ర మ్యాప్ ద్వారా నాయకులు, సమన్వయకర్తలకు వివరించారు.మ్యాప్ ప్రతులను ఎంపీ వద్దిరాజు వారికి అందజేశారు.



## మ్యూజియం ను మరింత ప్రాచుర్యంలోకి తేవడానికి రెవెన్యూ అధికారుల సహకారం తప్పనిసరి.

ఐటిడిఏ సహాయ ప్రాజెక్టు అధికారి జనరల్ డేవిడ్ రాజ్.



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),ఏప్రిల్ 25.** ఐటీడీఏ ప్రాంగణంలోని ట్రైబల్ మ్యూజియం ప్రారంభమైన నాటి నుండి రోజురోజుకీ సందర్శకుల తాకిడి పెరుగుతున్నదని, మ్యూజియంను మరింత ప్రాచుర్యంలోకి తేవడానికి రెవెన్యూ అధికారుల సహకారం తప్పనిసరిగా ఉండాలని ఐటిడిఏ సహాయ ప్రాజెక్టు అధికారి జనరల్ డేవిడ్ రాజ్ అన్నారు.

శుక్రవారం ఐటిడిఏ మ్యూజియంకు సంబంధించిన స్టిక్కర్లను ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్ ఆదేశాల మేరకు సబ్ కలెక్టర్ కార్యాలయంలోని ఆర్డీవో ఛాంబర్ లో ఆర్డీవో దామోదర్ రావు తో కలిసి రెవెన్యూ అధికారుల సమక్షంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సందర్శకుల కు మరియు పర్యాటకులకు ఆకర్షించేలా ట్రైబల్ మ్యూజియంను ఏర్పాటు చేయడం జరిగిందని, ప్రతిరోజు సందర్శకులు వారి కుటుంబాలతో వచ్చి ట్రైబల్ మ్యూజియంలోని కళాఖండాలను తిలకించి గిరిజన వంటకాలను ఆస్వాదిస్తున్నారని, మ్యూజియం యొక్క ప్రాముఖ్యత ఖండాంతరాలకు తెలియజేయడానికి సంబంధిత రెవెన్యూ అధికారులు మీ ఆధీనంలో ఉన్న లాడ్జిలకు ఇతర కార్యాలయాలకు తెలియజేసి మ్యూజియం అభివృద్ధికి తోడ్పడాలని అన్నారు.

ఈ కార్యక్రమంలో దుమ్ముగూడెం తాసిల్దార్ అశోక్ కుమార్, జేడీఎం హరికృష్ణ, సబ్ కలెక్టర్ కార్యాలయం తదితరులు పాల్గొన్నారు.

## యువతీ యువకులు క్రీడల పట్ల మక్కువ చూపించాలి.

- ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్.





**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్), ఏప్రిల్ 25.** వివిధ క్రీడలలో ప్రావీణ్యం ఉండి సరైన క్రీడా స్థలాలు లేక యువతీ యువకులు క్రీడల పట్ల మక్కువ చూపలేకపోతున్నారని తప్పనిసరిగా భద్రాచలం పట్టణంలో క్రీడా ప్రాంగణాన్ని ఏర్పాటు చేయుటకు సన్నాహాలు చేస్తున్నామని ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్ అన్నారు.

శుక్రవారం భద్రాచలం పట్టణంలోని సుందరయ్య నగర్ లోని డి ఆర్ సి సి పక్కన ఖాళీగా ఉన్న ప్రభుత్వ భూమిని ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పట్టణాల నుంచి మొదలుకొని పల్లెల వరకు ఎక్కడ చూసినా ఖాళీగా ఉన్న ప్రదేశాలలో పిల్లలు సరదాగా ఆటలాడుకుంటూ కనిపిస్తారని, కానీ భద్రాచలంలో క్రీడల పట్ల ఆసక్తి ఉన్న యువతీ యువకులు చాలామంది ఉన్న వారు ఆటలు ఆడుకోవడానికి సరైన క్రీడా ప్రాంగణాలు లేకపోవడం వలన ఎంతోమంది క్రీడాకారులు నిరుత్సాహానికి గురి అవుతున్నారని అన్నారు. క్రీడాకారులను దృష్టిలో పెట్టుకొని సుందరయ్య నగర్ లో ఉన్న 5 ఎకరాల ప్రభుత్వ భూమిని క్రీడా ప్రాంగణానికి అనువుగా ఉన్నది లేనిది సంబంధిత రెవెన్యూ అధికారులను అడిగి తెలుసుకొని తప్పనిసరిగా స్టేడియం ఏర్పాటు చేయడానికి ప్రణాళికలు రూపొందించాలని సంబంధిత ఇంజనీరింగ్ అధికారులకు సూచించారు.

అనంతరం సుందరయ్య నగరంలోని ఇందిరమ్మ కాలనీ సందర్శించి, సొంత భూమి ఉండి ఇందిరమ్మ ఇండ్లు కట్టుకునే ఇందిరమ్మ ఇండ్లు లబ్ధిదారులు త్వరగా ఇల్లు నిర్మించుకుంటే ప్రభుత్వం ద్వారా ఆర్థిక సహాయం పొందవచ్చని అన్నారు.

అనంతరం భద్రాచలం పట్టణంలోని అంబేద్కర్ సెంటర్లో ఉన్న ఆదివాసి గిరిజనుల మహనీయుల విగ్రహాలకు ఏమైనా మరమ్మత్తులు ఉంటే దానికి సంబంధించిన ప్రతిపాదనలు తయారుచేసి తనకు సమర్పించాలని అన్నారు.

ఈ కార్యక్రమంలో డి ఈ హరీష్, తాసిల్దార్ శ్రీనివాస్, ఆర్ ఐ నరసింహారావు, ఏ ఈ శివ, గ్రామపంచాయతీ ఈవో శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## పెట్రోల్ బంకులలో కనీస సౌకర్యాలు కల్పించండి...

మానవ హక్కుల సంఘం జిల్లా అధ్యక్షుడు తరుణ్



**పెబ్బేరు ఏప్రిల్25 ( సి కే న్యూస్)**అంతర్జాతీయ మానవ హక్కుల సంఘం ఆధ్వర్యంలో వనపర్తి జిల్లాలో పెట్రోల్ పంపు నిర్వాహకులకు కనీస సౌకర్యాలు కల్పించడం లేదని, డిఎస్ఓ కాశీ విశ్వనాథ్ కు మానవ హక్కుల సంఘం జిల్లా అధ్యక్షుడు తరుణ్ పిర్యాదు చేశారు.వినియోగదారుల హక్కులైనా మంచినీటి వసతి, టాయిలెట్, గాలి పంపు సౌకర్యము, అగ్నిమాపక నిరోధక యంత్రాలు, మెడికల్ కిట్, అత్యవసర సమయంలో ఫోన్ చేసుకునే సౌకర్యం ప్రతి పెట్రోల్ పంపు నిర్వాహకులు కల్పించాలని కోరారు.కార్యక్రమంలో మానవ హక్కుల సంఘం సభ్యులు ఆంజనేయులు పాల్గొన్నారు

# చేగుంట మండల కేంద్రంలో పోషన పక్షం

# బాలికలను రక్షిద్దాం బాలికలను చదివిద్దాం

సి డి పి ఓ స్వరూప

**ఏప్రిల్ 25 ( సీ కే న్యూస్) చేగుంట:**చేగుంట మండల కేంద్రంలో శుక్రవారం నాడు, బేటి బచావో బేటి పడావో, కార్యక్రమాన్ని, చేగుంట మండల్ ఎంపీడీవో కార్యాలయంలో, ఐ సి డి ఎస్, అంగన్వాడి సూపర్వైజర్ శైనిసువర్ణ, ఆధ్వర్యంలో, నిర్వహిస్తూ, ముఖ్య అతిథిగా రామయంపేట సిడిపిఓ స్వరూప, పాల్గొన్నారు, సీడిపిఓ మాట్లాడుతూ, ముఖ్య ఉద్దేశం, అంగన్వాడి కేంద్రాలలో, పోషక ఆహారంలో ఎన్నో ఉపయోగకరమైన పోషక పదార్థాలు ఉంటాయి అన్నారు ముఖ్యంగా గర్భిణీలు మరియు బాలింతలకు పిల్లలకు ఎంతగానో బలాన్ని చేకూరుస్తుంది, గర్భిణీలకు పోస్టిక ఆహారం తీసుకోవడం వలన రక్తహీనత ను తగ్గించవచ్చు, మరి ముఖ్యంగా 18 సంవత్సరాలు నిండకుండానే బాలికలకు బాల్య వివాహాలు చేయడం నేరం, అలానే స్త్రీలపై జరుగుతున్న అత్యాచారాలు జరగకుండా చూడాలి,పురుషులతో సమానంగా స్త్రీలను కూడా చూడాలి, స్త్రీలు సమాజంలో ఒక ముఖ్యమైన భాగం వారు మాతృత్వం, సంరక్షణ మరియు సృజనాత్మకత యొక్క ప్రతికలు శ్రీ, వివిధ రంగాల్లో తన ప్రతిభను చాటుకుంటున్నారు, అది విద్య, వైద్యం, సాహిత్యం, కళ, లేదా రాజకీయాలు అయిన, స్త్రీలు తమ హక్కులను తాను నిర్మలమైన, నిజంగా తాను అన్ని రంగాలలో, పురుషులతో సమానంగా వారు అన్ని రంగాలలో ముందుకు వెళ్లడం జరుగుతుంది, కాబట్టి, స్త్రీలను చిన్నచూపు చూడకూడదు,అని వారు కోరారు, ఈ కార్యక్రమంలో, ఐసిడిఎస్ అంగన్వాడి, సూపర్వైజర్ శైని సువర్ణ, ఐసిడిఎస్ సూపర్వైజర్స్, వివిధ గ్రామాల అంగన్ వాడీ టీచర్స్, చేగుంట మండల్ ఎమ్మార్వో శ్రీకాంత్, ఎంపీడీవో చిన్నారెడ్డి, హెల్త్ డిపార్ట్మెంట్, సిహెచ్ఓ, సంపతి, జిఎంఆర్ ఫౌండేషన్ శ్రీనివాస్, సంఘ సేవకులు అయిత పరజ్యోతి, వ్యవసాయ అధికారి హరిప్రసాద్, వివిధ ప్రభుత్వ ఉద్యోగులు పాల్గొన్నారు







## రెవెన్యూమంత్రి పేరిట వసూళ్లకు పాల్పడుతున్న ఇద్దరు అరెస్ట్.

- అధికారాన్ని దుర్వినియోగపరిస్తే కఠిన చర్యలు
- మంత్రి పొంగులేటి హెచ్చరిక.

**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),ఏప్రిల్ 25,**రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి పర్సనల్ అసిస్టెంట్ ( పిఎ) ల మని చెప్పి అమాయకులను మోసగిస్తున్న ఇద్దరు వ్యక్తులను నాగోల్ పోలీసులు అరెస్ట్ చేశారు. ఉమ్మడి వరంగల్ జిల్లాకు చెందిన బుస్సా వెంకటరెడ్డి ( వయస్సు 34), మచ్చ సురేష్ ( వయస్సు 30) హైదరాబాద్ నాగోల్ లో నివాసముంటున్నారు. వీరు మంత్రిగారి పిఎలమంటూ రెవెన్యూ అధికారులు, పోలీసులకు ఫోన్లు చేసి వసూళ్లకు పాల్పడుతున్నారు. ఈ విషయాన్ని మంత్రి దృష్టికి వచ్చిన వెంటనే పోలీసులకు ఫిర్యాదు చేశారు. దీనిపై విచారణ జరిపిన పోలీసులు అక్రమ వసూళ్లకు పాల్పడుతున్న ఇద్దరిని అరెస్ట్ చేశారు.

ఇక నుండి తన పిఎలమంటూ ఎవరైనా ఫోన్ చేస్తే,



ఎలాంటి చిన్న అనుమానం కలిగినా సచివాలయం లోని తన కార్యాలయం 040- 23451072 / 040-23451073 నెంబర్లకు ఫోన్ చేసి ఫిర్యాదు చేయాలని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ప్రజలకు సూచించారు. ఎవరైనా ఈ విధంగా అధికారాన్ని దుర్వినియోగపరిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.

## ప్రభుత్వంతో సింగరేని కాలరీస్ అధికారుల అవగాహన ఒప్పందం

- కలెక్టర్ ను కలిసిన సింగరేణి అధికారులు..



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),ఏప్రిల్ 25,**మణుగూరు సింగరేణి అధికారులు శుక్రవారం కలెక్టర్ జితేష్ వి పాటిల్ ని ఐడిఓసీలో కలిశారు. మణుగూరు మున్సిపాలిటీ పరిధిలోని కట్టు వాగు మరియు మెట్ల వాగు, పూడిక తీత పనులు మరియు మణుగూరు మున్సిపాలిటీ అంతా కూడా వరద ప్రభావిత ప్రాంతానికి గురి కాకుండా కట్టుదిట్టమైనటువంటి ఏర్పాట్లు చేయడానికి కలెక్టర్ ని కలిసి ప్రభుత్వంతో 83.25.లక్షలు కు గాను ఎం ఓ యు చేసుకున్నారు.సింగరేణి కాలరీస్ వలన సంస్థ చుట్టుపక్కలలో ఉన్న గ్రామాలలో అందరికీ కూడా విద్య, వైద్య సహాయం ఉద్యోగ సౌకర్యాలు కల్పిస్తూ చెరువులు, కుంటలు, వ్యవసాయం మౌలిక వసతులు తదితర అనేక ఇటువంటి సదుపాయాలు ప్రజలకు కల్పిస్తున్నందుకు సింగరేణి అధికారులను కలెక్టర్ అభినందించారు.

## ప్రతి పౌరుడు ఈ ముప్పు ను సీరియస్ గా తీసుకోవాలి.

ఉగ్రవాదాన్ని తరిమికొట్టాలి.

బిజెపి పార్టీ రాష్ట్ర నాయకులు ఏల చంద్రశేఖర్.

**సి కె న్యూస్ వలిగొండ మండలం ప్రతినిధి బాలరాజు ఏప్రిల్ 24.** బిజెపి పార్టీ రాష్ట్ర నాయకులు ఏలే చంద్రశేఖర్ .మీడియాతో మాట్లాడుతూ "ఇది యుద్ధం కాదు%ౄ% ఇది మతంపై, మానవత్వంపై, శాంతిపై విరూపమైన దాడి. అమాయక హిందూ పర్యాటకుల్ని లక్ష్యంగా చేసుకొని కాల్చి చంపిన విధానం పైశాచికం. ఉగ్రవాదుల ఈ పాశవిక చర్య మానవ చరిత్రలో మచ్చలేని ముద్రగా నిలవనుంది," అని తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. "భారతదేశం శాంతి, సంస్కృతి, సహనానికి నిలయమైన దేశం. ఇలాంటి దాడులు మన విలువలకు సవాళ్లుగా మారుతున్నాయి. ప్రజలంతా ఐక్యంగా నిలబడి ఈ అసూర శక్తుల్ని ఎదుర్కొనాల్సిన సమయం ఆసన్నమైంది. ప్రతి పౌరుడు ఈ ముప్పును సీరియస్‌గా తీసుకోవాలి," అంటూ పిలుపునిచ్చారు.

"పుణ్యభూమిలో శాంతిని ఛిద్రం చేయాలనే కుట్రలు సాగుతున్నాయి. కానీ చీకటికి ఎప్పుడూ వెలుతురు గెలుస్తుంది. భారతీయుల ఐక్యతే చివరికి విజయం సాధించనుంది" అని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ దాడుల్లో సుమారు 30 మంది వరకు మృతిచెందినట్లు, ఎంతోమంది తీవ్రంగా గాయపడినట్లు, ఇంకా కొంతమంది చావుబతుకుల మధ్య పోరాడుతున్నారనీ పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో,

"ఉగ్రవాదులపై చర్యలకు ఆర్మీ ఏవిధంగా ముందుకు వెళ్లినా మేమంతా ఆ పరాక్రమానికి అండగా నిలుస్తాం. మానవతా విలువలకు మద్దతుగా, ఉగ్రవాద వ్యతిరేక పోరాటంలో భాగస్వాములమవుతాం," అని స్పష్టం చేశారు.



"ఇప్పుడు సమయం ఒకటే... ఉగ్రా వాదాన్ని తుడిచిపెట్టాలి. ప్రపంచం మొత్తం కలసి ఈ అసహ్య ఉగ్రవాద ధోరణులకు చెక్ పెట్టాలి. అమాయకుల జీవితాల్ని లక్ష్యంగా చేసుకున్న ఉగ్రవాదులకు మనం తగిన బుద్ధి చెప్పాలి" అని మీడియాతో అన్నారు.

## సైనిక దుస్తుల్లో వచ్చి హత్యలు చేయడం పిరికిపందచర్య.

బిజెపి పార్టీ మండల నాయకులు మందుల నాగరాజు .



**సి కె న్యూస్ వలిగొండ మండలం ప్రతినిధి బాలరాజు ఏప్రిల్ 24.** బిజెపి పార్టీ మండల నాయకులు మందుల నాగరాజు నాగారం, గ్రామం మీడియాతో మాట్లాడుతూ "ఇది యుద్ధం కాదు%ౄ% ఇది మతంపై, మానవత్వంపై, శాంతిపై విరూపమైన దాడి. అమాయక హిందూ పర్యాటకుల్ని లక్ష్యంగా చేసుకొని కాల్చి చంపిన విధానం పైశాచికం. ఉగ్రవాదుల ఈ పాశవిక చర్య మానవ చరిత్రలో మచ్చలేని ముద్రగా నిలవనుంది," అని తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. "భారతదేశం శాంతి, సంస్కృతి, సహనానికి నిలయమైన దేశం. ఇలాంటి దాడులు మన విలువలకు సవాళ్లుగా మారుతున్నాయి. ప్రజలంతా ఐక్యంగా నిలబడి ఈ అసూర శక్తుల్ని ఎదుర్కొనాల్సిన సమయం ఆసన్నమైంది. ప్రతి పౌరుడు ఈ ముప్పును సీరియస్‌గా తీసుకోవాలి," అంటూ పిలుపునిచ్చారు.

"పుణ్యభూమిలో శాంతిని ఛిద్రం చేయాలనే కుట్రలు సాగుతున్నాయి. కానీ చీకటికి ఎప్పుడూ వెలుతురు గెలుస్తుంది. భారతీయుల ఐక్యతే చివరికి విజయం సాధించనుంది" అని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ దాడుల్లో సుమారు 30 మంది వరకు మృతిచెందినట్లు, ఎంతోమంది తీవ్రంగా గాయపడినట్లు, ఇంకా కొంతమంది చావుబతుకుల మధ్య పోరాడుతున్నారనీ పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో,

"ఉగ్రవాదులపై చర్యలకు ఆర్మీ ఏవిధంగా ముందుకు వెళ్లినా మేమంతా ఆ పరాక్రమానికి అండగా నిలుస్తాం. మానవతా విలువలకు మద్దతుగా, ఉగ్రవాద వ్యతిరేక పోరాటంలో భాగస్వాములమవుతాం," అని స్పష్టం చేశారు.

"ఇప్పుడు సమయం ఒకటే... ఉగ్రా వాదాన్ని తుడిచిపెట్టాలి. ప్రపంచం మొత్తం కలసి ఈ అసహ్య ఉగ్రవాద ధోరణులకు చెక్ పెట్టాలి. అమాయకుల జీవితాల్ని లక్ష్యంగా చేసుకున్న ఉగ్రవాదులకు మనం తగిన బుద్ధి చెప్పాలి" అని మీడియాతో అన్నారు.

## ఉగ్రవాదుల దాడికి వ్యతిరేకంగా కొవ్వొత్తులతో భద్రాచలంలో భారీ ర్యాలీ

**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, సాయి కౌశిక్ ఏప్రిల్ 25,**జమ్మూ-కాశ్మీర్‌లో పహల్గామలో ఉగ్రవాదులు జరిపిన కాల్పులను నిరసిస్తూ, ఉగ్రవాదాన్ని నిర్మూలించాలని కోరుతూ కొలపుడి వరుణ్ పిలుపు మేరకు కుల మతాలకు అతీతంగా భద్రాచలంలో కొవ్వొత్తులతో స్థానిక అంబేద్కర్ సెంటర్ నుండి బ్రిడ్జి సెంటర్ వరకు కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించి నిరసన వ్యక్తం చేశారు. అనంతరం ఉగ్రవాదుల దాడుల్లో మరణించిన వారికి నివాళులర్పించారు.

ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన భద్రాచలం శాసనసభ్యులు డాక్టర్ తెల్ల వెంకట్రావు , మాజీ శాసనసభ్యుల పొదెం.వీరయ్య, బాల నర్సారెడ్డి, మానే రామకృష్ణ మాట్లాడుతూ ... అమాయక పర్యాటకుల పై అత్యంత కర్కశంగా దొంగ చాటున ఉగ్రవాదులు దాడి చేయడం పిరికితనానికి నిదర్శనం అని అన్నారు. భవిష్యత్తు లో ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా గట్టి చర్యలు చేపట్టాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వాలు ఉగ్రవాన్ని కూకటివేళ్లతో నిలిచే విధంగా కట్టుదిట్టమైన ఏర్పాటు చేయాలని కోరారు. భారతదేశంలో ఉగ్రవాదులకు భయం కలిగే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు.



## ఎన్ హెచ్ 44 రోడ్డు పక్కన తెలియని వ్యక్తి లాబ్యాం

ఏప్రిల్ 25 ( సీ కే న్యూస్)



**చేగుంట :**చేగుంట మండల గ్రామ శివారులోని మకరాజుపేట బ్రిడ్జి ఎన్ హెచ్ 44 రోడ్డు టాయిలెట్స్ పక్కన సుమారు 200 మీటర్ల దూరం లో ఒక మగ మనిషి గుర్తుతెలియని శవం వయసు, 30 సంవత్సరాల నుంచి 40 వరకు ఉండవచ్చు,ముఖము కుళ్లిపోయి ఉబ్బి పడి ఉన్నది, మృతిని వివరాలు తెలియలేదు మృతుని శవం పై గోధుమరంగు ఫుల్షర్టు నలుపురంగు పాయింటు కలదు,మృతుడు చామన చాయ రంగు కలదు, ఈ విషయములో, మెదక్ జిల్లా ఎస్పీ ఆదేశానుసారముగా చేగుంట పోలీస్ జి చైతన్య కుమార్ రెడ్డి, సబ్ ఇన్స్పెక్టర్, కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించి, చేగుంట గ్రామ శివారులో గల అక్షిత దవ్వ షేర్ పంజాబీ దాబాలో నార్కోటిక్ ఆధ్వర్యంలో తనిఖీలు నిర్వహిస్తున్నారు,

## ఏప్రిల్ 27న కామన్ ఎంట్రెన్స్ టెస్ట్ పరీక్షా కేంద్రాల వద్ద సెక్షన్ 163 బి.ఎన్.ఎస్.ఎస్. యాక్ట్ అమలు.....

- ఖమ్మం పోలీస్ కమిషనర్ సునీల్ దత్



**సికె న్యూస్ ప్రతినిధి ఖమ్మం, ఏప్రిల్ -25 :**ఏప్రిల్ 27న కామన్ ఎంట్రెన్స్ టెస్ట్ పరీక్ష కేంద్రాల వద్ద సెక్షన్ 163 బి.ఎన్.ఎస్.ఎస్. యాక్ట్ అమలులో ఉంటుందని ఖమ్మం పోలీస్ కమీషనర్ సునీల్ దత్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు .తెలంగాణ మోడల్ స్కూల్ లలో 2025-26 విద్యా సంవత్సరానికి 6వ తరగతి ప్రవేశాలు, 7 నుంచి 10వ తరగతి వరకు మిగిలి ఉన్న సీట్ల భర్తీ కోసం ఏప్రిల్ 27న నిర్వహిస్తున్న కామన్ ఎంట్రెన్స్ టెస్ట్ పరీక్షల కేంద్రాల సమీపంలో గల ఇంటర్నెట్ సెంటర్లు, జిరాక్స్ సెంటర్లు, స్టేషనరీ షాప్ లకు 200 మీటర్ల రేడియస్ లో సెక్షన్ 163 బి.ఎన్.ఎస్.ఎస్. యాక్ట్ అమలులో ఉంటుందని అన్నారు.ఏప్రిల్ 27న ఉదయం 8.00 నుంచి సాయంత్రం 6.00 గంటల వరకు పరీక్షా కేంద్రాల సమీపంలో ఈ సెక్షన్ అమలులో ఉంటుందని, ఐదుగురి కంటే ఎక్కువ మంది గుమిగూడటానికి వీలు లేదని, ఎవరైనా ఈ ఆదేశాలను అతిక్రమిస్తే సెక్షన్ 163 బి.ఎన్.ఎస్.ఎస్. యాక్ట్ ప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుందని పోలీస్ కమీషనర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## భూ హక్కులపై రైతులకు భద్రత కల్పించేలా భూ భారతి చట్టం రూపకల్పన .....

- వైరా ఎమ్మెల్యే మాలోతు రాందాస్ నాయక్
- వైరా మండల కేంద్రంలో భూ భారతి చట్టం పై నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో పాల్గొన్న వైరా ఎమ్మెల్యే




**సికె న్యూస్ ప్రతినిధి ఖమ్మం, ఏప్రిల్ -25 :**భూ హక్కులపై రైతులకు భద్రత కల్పించేలా భూ భారతి చట్టం రూపకల్పన చేశామని వైరా ఎమ్మెల్యే మాలోతు రాందాస్ నాయక్ అన్నారు. శనివారం వైరా మండల కేంద్రంలోని కామిశెట్టి కల్యాణ మండపంలో నిర్వహించిన తెలంగాణ భూ భారతి (భూమి హక్కుల) చట్టం- 2025 పై అవగాహన కార్యక్రమంలో వైరా ఎమ్మెల్యే మాలోతు రాందాస్ నాయక్, ఆర్డీఓ నరసింహా రావు లు పాల్గొన్నారు.

ఈ సందర్భంగా వైరా ఎమ్మెల్యే మాలోతు రాందాస్ నాయక్ మాట్లాడుతూ రాజకీయాల కోసం ఏర్పాటు చేసిన కార్యక్రమం ఇది కాదని, రైతాంగానికి భూ సమస్యల పరిష్కారం, భూ హక్కులు కల్పించే విధంగా భూ భారతి చట్టం రూపొందించామని అన్నారు.

భూ హక్కులపై రైతులకు ఉన్న అభద్రత తొలగించేలా చర్యలు తీసుకుంటామని అన్నారు. గత ప్రభుత్వం అనుభవదారు కాలం తొలగించి చిన్న రైతుల పొలాలను ఆసాములకు అప్పగించిందని, నేడు ఆ రికార్డులను భూ భారతి ద్వారా సరి చేస్తామని అన్నారు.

గతంలో ఉన్న విఆర్ఓ వ్యవస్థ, అనుభవ దారు కాలం మళ్ళీ వస్తుందని, ఎప్పుడైనా తహసిల్దార్ కార్యాలయానికి వెళ్లి పహాణి రాసి తీసుకునేలా ఏర్పాట్లు చేస్తామని అన్నారు. భూ భారతి చట్టంపై ప్రజలు అందించిన సూచనలు కూడా తీసుకొని అవసరమైన మార్పులు తీసుకుని వస్తామని అన్నారు.

కార్యక్రమంలో ఆర్డీఓ జి. నరసింహా రావు భూ భారతి చట్టంపై రైతులకు అవగాహన కల్పించి, వారి సందేహాలను నివృత్తి చేసారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, భూ భారతి చట్టం ద్వారా పక్కాగా భూ సరిహద్దులు నిర్ణయిస్తారని, రైతులకు, భూ హక్కుదారులకు ఉచిత న్యాయ సహాయం అందుబాటులో ఉంటుందని అన్నారు. భూ భారతి చట్టం ప్రకారం అధికారులు అందించిన ఆర్డర్ల పై సంతృప్తి చెందకుంటే అప్పీల్ చేసుకునే అవకాశం ఉందని అన్నారు. వారసత్వం, వీలునామా ద్వారా భూమిపై హక్కులు సంక్రమిస్తే తహసిల్దార్ విచారణ జరిపి రికార్డుల్లో మ్యుటేషన్ చేస్తారని, నిర్ణీత గడువు 30 రోజుల లోగా మ్యుటేషన్ పూర్తి చేయకుంటే ఆటోమేటిక్ గా మ్యుటేషన్ జరుగుతుందన్నారు.

భూముల రిజిస్ట్రేషన్, మ్యుటేషన్ ముందు తప్పనిసరిగా భూమి సర్వే జరిపించి మ్యాప్ తయారు చేయాల్సి ఉంటుందన్నారు. భూముల విస్తీర్ణం మార్పులు, చేర్పులకు అవకాశం ఉందని తెలిపారు. భవిష్యత్తులో మనిషికి ఆధార్ కార్డు ఉన్నట్లు భూమికి భూ దార్ కార్డు అందించడం జరుగుతుందని అన్నారు. పెండింగ్ సాదా బైనామాల పరిష్కారం కోసం భూ భారతి చట్టంలో ప్రభుత్వం అవకాశం కల్పించిందని అన్నారు. ఈ కార్యక్రమంలో వైరా మండల తహసీల్దార్ కే.వి. శ్రీనివాస్ రావు, ఎంపీడీఓ సరస్వతి, వ్యవసాయ శాఖ అధికారిణి కరుణ శ్రీ, మునిసిపల్ కమీషనర్ వేణు, అధికారులు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## భూ సమస్యల పరిష్కారం కోసం భూ భారతి చట్టం.....

వైరా ఎమ్మెల్యే మాలోతు రాందాస్ నాయక్

ఏన్కూరు మండల కేంద్రంలో నిర్వహించిన భూ భారతి చట్టం అవగాహన కార్యక్రమంలో పాల్గొన్న వైరా ఎమ్మెల్యే




**సికె న్యూస్ ప్రతినిధి ఖమ్మం, ఏప్రిల్ -25 :**
భూ సమస్యల పరిష్కారం కోసం భూ భారతి చట్టం తయారు చేశామని వైరా ఎమ్మెల్యే మాలోతు రాందాస్ నాయక్ అన్నారు. శుక్రవారం ఏన్కూరు మండల కేంద్రంలోని కమ్మ వారి కళ్యాణ మండపంలో నిర్వహించిన భూ భారతి భూమి హక్కుల చట్టం-2025 అవగాహన కార్యక్రమంలో వైరా ఎమ్మెల్యే మాలోతు రాందాస్ నాయక్, అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస్ రెడ్డి తో కలిసి పాల్గొన్నారు.

ఈ సందర్భంగా వైరా ఎమ్మెల్యే మాలోతు రాందాస్ నాయక్ మాట్లాడుతూ భూ హక్కులపై రైతులకు ఉన్న అభద్రత తొలగించేలా చర్యలు తీసుకుంటామని అన్నారు. గత ప్రభుత్వం అనుభవదారు కాలం తొలగించి చిన్న రైతుల పొలాలను ఆసాములకు కట్టబెట్టింది అని, వాటిని భూ భారతి ద్వారా సరి చేస్తామని అన్నారు. తహసిల్దార్ కార్యాలయానికి వెళ్లి పహాణి రాసి తీసుకునేలా ఏర్పాట్లు చేస్తామని, విఆర్ఓ వ్యవస్థ, అనుభవదారు కాలం మళ్ళీ వస్తుందని, భూ భారతి చట్టంపై ప్రజలు అందించిన సూచనలు పరిగణలోకి తీసుకొని అవసరమైన మార్పులు తీసుకుని వస్తామని అన్నారు. రైతాంగ భూ సమస్యల పరిష్కారం, భూ హక్కులు కల్పించే విధంగా భూ భారతి చట్టం రూపొందించామని అన్నారు.

కార్యక్రమంలో అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ, పెండింగ్ లో ఉన్న సాధా బైనామా పరిష్కారం కోసం భూ భారతి చట్టంలో ప్రభుత్వం అవకాశం కల్పించిందని,

హక్కుల రికార్డుల వివరాలను నమోదు చేసి పాసు బుక్ జారీ చేస్తారని అన్నారు. రెవెన్యూ వ్యవస్థను బలోపేతం చేసేందుకు ప్రతి గ్రామంలో గ్రామ పరిపాలన అధికారులను నియమించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని అన్నారు. మనిషికి ఆధార్ కార్డు లాగా భూమికి భూదార్ సంఖ్య కేటాయింపు ప్రణాళిక చేస్తుందని, దీని ద్వారా భూ ఆక్రమణలకు చెక్ పెట్టవచ్చని అన్నారు. భూ భారతి చట్టం పై అవగాహన కల్పించేలా కర పత్రాలను పంపిణీ చేశామని, ప్రజలు వీటిని గమనించాలని ఏమైనా సందేహాలు ఉంటే తీర్చడానికి అధికారులు ఎప్పుడూ సిద్ధంగా ఉంటారని అన్నారు.

భూ సమస్యలపై అధికారులు అందించిన ఆర్డర్ల పై భూ భారతి చట్టం ప్రకారం ఆప్పీల్ చేసుకునే అవకాశం ఉందని, రెవెన్యూ డివిజన్ అధికారి నిర్ణయంపై కలెక్టర్ వద్ద, కలెక్టర్ నిర్ణయంపై భూమి ట్రిబ్యునల్ వద్ద అప్పీల్ చేసుకోవచ్చుని, అప్పీల్ వ్యవస్థ అందించిన తీర్పు తర్వాత కూడా సంతృప్తి చెందకపోతే సివిల్ కోర్టుకు వెళ్ళవచ్చని, దరఖాస్తుదారులకు అవసరమైన ఉచిత న్యాయ సలహాను ప్రభుత్వం అందిస్తుందని అన్నారు. ప్రతి గ్రామంలో రెవెన్యూ రికార్డులు తయారు చేసి, ప్రతి సంవత్సరం గ్రామాలలో రికార్డు డిస్ ప్లే చేయడం జరుగుతుందని అన్నారు.

అంతకుముందు అదనపు కలెక్టర్ భూ భారతి చట్టంపై రైతులకు అవగాహన కల్పించి, వారి సందేహాలను నివృత్తి చేసారు.

ఈ కార్యక్రమంలో కల్లూరు ఆర్డీఓ ఎల్. రాజేందర్ గౌడ్, వ్యవసాయ శాఖ ఏ.డి. కరుణ శ్రీ, ప్యాక్స్ చైర్మన్ శెట్టిపెల్లి వెంకటేశ్వర్లు, ఏన్కూరు మండల తహసీల్దార్ సి.హెచ్. శేషగిరి రావు, ఎంపీడీఓ రమేష్, మండల వ్యవసాయ శాఖ అధికారి నరసింహా రావు, ఎంపీఓ జీవీఎస్. నారాయణ, పంచాయతీ సెక్రటరీలు, ఏ.ఈ.ఓ లు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## ఉగ్రవాదులది దేశ సమైక్యతను దెబ్బతీసే కుట్ర.

- టెర్రరిస్టు మూలలను సమూలంగా నిర్మూలించాలి.
- ఉగ్రవాద అంతానికి సమైక్యంగా పోరాడుదాం.
- 'జమ్ము-కాశ్మీర్' ముమ్మాటికీ భారత్లో అంతర్భాగమే.
- కాశ్మీర్ ప్రజలకు భారత సమాజం అండగా ఉంటుంది.
- సీపీఐ జిల్లా కార్యదర్శి ఎస్ కే సబీర్ పాషా, ఉర్దూ ఘర్ చైర్మన్ నయీమ్ ఖురేషి.
- ముస్లిం జేఏసీ ఆధ్వర్యంలో మానవహారంతో నిరసన..మృతులకు నివాళి.




**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),ఏప్రిల్ 25,**కొత్తగూడెం : పెహల్గాంలో జరిగిన పాక్ ప్రేరేపిత ఉగ్రదాడి భారతదేశ సమగ్రత, సమైక్యతను, మత సామరస్యాన్ని దెబ్బతీసే కుట్రని, ఈ కుట్రలను సమిష్టిగా తిప్పికొట్టాలని సీపీఐ జిల్లా కార్యదర్శి ఎస్ కే సాబీర్, సిపిఎం జిల్లా కార్యదర్శి మచ్చ వెంకటేశ్వర్లు, ఉర్దూ ఘర్ చైర్మన్ నయీమ్ ఖురేషి, కాంగ్రెస్ నాయకులు నాగ సీతారాములు, ఆళ్ల మురళి అన్నారు. పెహల్గాంలో యాత్రికులపై జరిగిన టెర్రరిస్టుల దాడికి నిరసనగా, మృతులకు నివాళులర్పిస్తూ కొత్తగూడెం ముస్లిం జాయింట్ యాక్షన్ కమిటి ఆధ్వర్యంలో శుక్రవారం రైల్వే స్టేషన్ సెంటర్లో మానవహారం నిర్మించి మృతులకు నివాళులర్పించిన అనంతరం జరిగిన సభలో నాయకులు మాట్లాడుతూ జమ్ము-కాశ్మీర్ భారత భూభాగంలో అంతర్భాగమేనని, ఎప్పటికీ దేశం నుంచి వేరుచేయలేరన్నారు. కాశ్మీర్ సమస్యను ఆసరాగా చేసుకుని పాక్ ఉగ్రవాదులు అమాయక ప్రజలపై దాడులకు తెగబడటం దుర్మార్గమన్నారు. పెహల్గాంలో జరిగిన ఉగ్రదాడి అత్యంత హేయమని అన్నారు. నాడు బ్రిటిష్ దొరలను దేశంనుంచి వెళ్లగొట్టేందుకు కులమతాలకతీతంగా పోరాటం చేశామని, నేడు ఉగ్రవాదులను తరిమేందుకు పోరాడదామని, దేశ సమైక్యతకు పాటుపడదామని పిలిపునిచ్చారు. ఉగ్రవాదానికి మతం రంగు పులిమి దేశాన్ని విచ్ఛిన్నం చేయాలనే వారి ఆకాంక్షను నెరవేరనివ్వబోమని స్పష్టం చేశారు. కార్యక్రమంలో జేఏసీ ఉమర్ ఫరూక్, అబ్దుల్ రబ్, ఎండి షరీఫ్, ఎండి అబిద్, అమీర్ ఖాద్రి, జావేద్, ఎండి అయూబ్, అన్వర్, బాబు జానీ తదితరులు పాల్గొన్నారు.

## సురక్ష ఆసుపత్రిని తనిఖీ చేసిన డిఎంహెచ్వో



**సికె న్యూస్ ప్రతినిధి ఖమ్మం:** జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ బి.కళావతి బాయి సాధారణ తనిఖీలలో భాగంగా డీప్యూటీ డి.ఎం.ఎచ్.ఓ. డాక్టర్ సైదులు, పిఓ (ఎన్ వి బి డి సి పి) డాక్టర్ వెంకట రమణ తో కలసి సురక్ష ఆసుపత్రి ని సందర్శించి తనిఖీలు చేశారు. ముందుగా ఓ.పి., ఐ.పి. రిజిసర్లు చెక్ చేసి ఫీజులు ఎంత వసూలు చేస్తున్నారో అడిగి తెలుసుకున్నారు అనంతరం అపరేషన్ థియేటర్, వార్డులను పరిశీలించారు. రోగులకు అందించిన సేవలను అడిగి తెలుసుకొన్నారు. ఆసుపత్రి కి అన్ని అనుమతులను పరిశీలించి స్టాఫ్ వివరాలు ఎప్పటికప్పుడు ఆఫీస్ కు తెలియచేయాలని ఆదేశించారు జిల్లా లో అన్ని ఆసుపత్రులు తప్పనిసరిగా రిజిస్ట్రేషన్ చేసుకోవాలని, రిజిస్ట్రేషన్ లేకుండా నడిపితే చర్యలు తప్పవని హెచ్చరించారు. మరల వస్తానని అప్పటివరకు అన్ని విభాగాలు, రిజిస్టర్లు, ల్యాబ్, పద్ధతి ప్రకారం ఉంచాలని లేకుంటే చట్ట ప్రకారం చర్యలు తీసుకొంటామని చెప్పారు.అన్ని వివరాలతో నోటీసు పంపుతామని రెండు రోజులలో వివరణ ఇచ్చి సరిచేసుకోవాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో డీప్యూటీ డెమో సాంబశివ రెడ్డి, రామకృష్ణ సీనియర్ అసిస్టెంట్ పాల్గొన్నారు.

## భూ సమస్యల పరిష్కారానికి రెవెన్యూ సదస్సులలో దరఖాస్తు చేసుకోవాలి...

- ఎస్డీసి, పాలేరు నియోజకవర్గ నోడల్ అధికారిణి రాజేశ్వరి
- భూ భారతి చట్టంతో భూ సమస్యలు వేగంగా పరిష్కారం
- నేలకొండపల్లి మండలం తిరుమలాపురం తండా గ్రామంలో రెవెన్యూ సదస్సును తనిఖీ చేసిన నోడల్ అధికారిణి

**సికె న్యూస్ ప్రతినిధి ఖమ్మం/నేలకొండపల్లి, ఏప్రిల్ -24**
భూ సమస్యల శాశ్వత పరిష్కారానికి ప్రభుత్వం భూ భారతి చట్టాన్ని అమల్లోకి తెచ్చిందని, గ్రామాల్లో చేపడుతున్న రెవెన్యూ సదస్సుల్లో భూ సమస్యల పరిష్కారానికి దరఖాస్తు చేసుకోవాలని ఎస్డీసి, పాలేరు నియోజకవర్గ నోడల్ అధికారిణి ఎం. రాజేశ్వరి తెలిపారు. గురువారం నేలకొండపల్లి మండలం తిరుమలాపురం తండా గ్రామంలో చేపట్టిన రెవెన్యూ సదస్సును నియోజకవర్గ నోడల్ అధికారిణి తనిఖీ చేశారు. ఈ సందర్భంగా భూ సమస్యలకు సంబంధించి దరఖాస్తుల స్వీకరణ ప్రక్రియ, నిర్వహిస్తున్న రిజిస్టర్లు, దరఖాస్తుదారులకు ఇస్తున్న రశీదు, ఏ ఏ సమస్యలపై దరఖాస్తులు వస్తున్నది పరిశీలించారు. సమస్యల పరిష్కారానికి దరఖాస్తు చేసుకుంటున్న రైతులతో సమస్యలు అడిగి తెలుసుకుని, భూ భారతి చట్టంపై అవగాహన కల్పించారు.

ఈ సందర్భంగా నియోజకవర్గ నోడల్ అధికారిణి మాట్లాడుతూ, రైతులకు తమ భూముల విషయంలో ఉన్న అభద్రత భావాన్ని తావు నీయకుండా జవాబుదారుతనాన్ని పెంచేందుకు భూ భారతి చట్టాన్ని చేపట్టడం జరిగిందని అన్నారు. కొత్త చట్టం ద్వారా లావాదేవీల సేవలు, రిజిస్ట్రేషన్, ముటేషన్, నిషేధిత భూములు, ఆర్ఓఆర్ మార్పులు చేర్పులు వంటి సేవలు సులభతరం అవుతాయని తెలిపారు. రైతులకు, అధికారులకు సులభంగా అర్థం అయ్యేలా సామాన్య, గ్రామీణ ప్రజల, రైతుల సమస్యలు పరిష్కారం అయ్యేలా భూ భారతి చట్టం ఉందన్నారు. హక్కుల రికార్డులలో తప్పుల సవరణకు భూ భారతి లో అవకాశం ఉందన్నారు. పెండింగ్ సాదా బైనామా దరఖాస్తుల పరిష్కారం లభిస్తుందన్నారు. భూమి హక్కులు ఏ విధంగా సంక్రమించిన మ్యుటేషన్ చేసి రికార్డులలో నమోదు చేయవచ్చన్నారు.

భూ సమస్యల పరిష్కారానికి భూ భారతి చట్టంలో రెండు అంచెల అప్పీల్ వ్యవస్థ ఉందని తెలిపారు. భూదార్ కార్డుల జారీ జరుగుతుందన్నారు. రైతులకు ఉచిత న్యాయ సహాయం లభిస్తుందని తెలిపారు. గ్రామ రెవెన్యూ రికార్డుల నిర్వహణ ఉంటుందని, మోసపూరితంగా హక్కుల రికార్డులు మార్చి, ఎవరైనా ప్రభుత్వ, భూదాన్, అసైన్డ్, ఎండోమెంట్, వక్ఫ్ భూములకు పట్టాలు పొందితే రద్దుచేసే అధికారం చట్టంలో ఉందన్నారు

హక్కుల రికార్డుల్లో తప్పుల సవరణకు, భూమి హక్కులు ఉంది రికార్డులో లేనివారు హక్కుల రికార్డులో నమోదు చేయించుకోవడానికి కొత్త చట్టం వచ్చిన సంవత్సరం లోగా దరఖాస్తు చేసుకోవాలని నోడల్ అధికారిణి అన్నారు.

పైలట్ ప్రాజెక్ట్ క్రింద ఎంపిక అయిన నేలకొండపల్లి మండలంలో రెవెన్యూ సదస్సుల్లో భాగంగా అధికారులు కొంగర, అమ్మగూడెం గ్రామాల్లో రెవెన్యూ సదస్సులు నిర్వహించి, రైతుల నుండి భూ సమస్యల దరఖాస్తులు స్వీకరించారు.

ఈ సందర్భంగా తిరుమలాపురం తాండ గ్రామంలో చేపట్టిన రెవెన్యూ సదస్సులో భూ సమస్యలకు సంబంధించి 31, కొంగర గ్రామంలో 23, అమ్మగూడెం గ్రామ రెవెన్యూ సదస్సులో 68 దరఖాస్తులు అధికారులు స్వీకరించారు. స్వీకరించిన దరఖాస్తులకు అధికారులు రశీదులు అందజేశారు.

ఈ కార్యక్రమంలో నేలకొండపల్లి మండల తహసీల్దార్ వెంకటేశ్వర్లు, తహసీల్దార్ తఫజ్జుల్ హుస్సేన్, ఆర్ఐలు రవి, మధు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# కృతి షెట్టి.. డెనిమ్ స్కర్ట్ లో హీటెక్కించేచేసిందిగా..





## కేథరీన్ త్రెసా యూత్‌ఫుల్ వైబ్‌ని చంపింది

టాలెంట్ తో పాటు గ్లామర్, స్టైల్ పరంగా కూడా కృతి షెట్టి ఎప్పుడూ ఫ్రంట్‌లోనే ఉంటుంది. 'ఉప్పెన' సినిమాతో తెలుగు ప్రేక్షకుల మనసు దోచిన ఈ ముద్దుగుమ్మ.. ఇప్పుడు తన లేటెస్ట్ లుక్‌తో మరోసారి సోషల్ మీడియాలో ఫుల్ అటెన్షన్ దక్కించుకుంది. ఓ బ్రాండెడ్ హూడీ, షార్ట్ డెనిమ్ స్కర్ట్, స్టయిలిష్ యెల్లో షూస్ లో కృతి ఇచ్చిన స్టన్నింగ్ పోస్టులు ట్రెండింగ్‌లోకి వచ్చాయి.ఇన్‌డోర్ లో సాఫ్ట్ లైట్ ఎఫెక్ట్ తో తీసిన ఈ ఫోటోలు.. కృతి ఫ్యాషన్ సెన్స్ ఎంత మోర్డన్‌గా మారిందో చూపిస్తున్నాయి. ఆమె వేసుకున్న క్రీమ్ కలర్ హూడీపై ఉన్న డిజైన్, హెయిర్ స్టైల్, అలాగే జీన్స్ షార్ట్‌పై వేసుకున్న పోజ్ లు ఫ్యాన్స్ కి కొత్తగా అనిపించాయి. ముఖ్యంగా మినిమల్ మేకప్ లోనూ ఆమె ఫేస్ గ్లో, ఎక్స్‌ప్రెషన్స్ అసలు మిస్ కాలేదని అభిమానులు కామెంట్స్ చేస్తున్నారు.కృతి ఈ ఫోటోషూట్ ద్వారా ప్రముఖ బ్రాండ్ కి ప్రమోట్ చేస్తోంది. ఇది కృతి కెరీర్ లో బ్రాండింగ్ పరంగా మరో ముందడుగుగా భావించవచ్చు. ఇక ఉప్పెన అనంతరం అమ్మడు అవకాశాలు బాగానే అందుకున్నా హిట్స్ అయితే పెద్దగా రాలేదు. ఇక సక్సెస్ లేకున్నా ఫ్యాషన్ రంగంలో కూడా బ్రాండ్ అంబాసిడర్‌గా అడుగులు వేస్తోంది.ఇటీవల కృతి తక్కువ సినిమాలు చేస్తోందన్న కామెంట్లు వచ్చినా.. ఆమె ఫొటోషూట్లు మాత్రం నిత్యం హైలైట్ అవుతున్నాయి. ఈ లేటెస్ట్ లుక్ చూసినవాళ్లంతా.. "ఫ్యాషన్ కి న్యూ డెఫినిషన్ ఇచ్చింది కృతి షెట్టి" అంటూ కామెంట్లు పెడుతున్నారు. అంతే కాదు, "ఈ యంగ్ హీరోయిన్‌ను త్వరలో మల్టీలాంగ్వేజ్ ప్రాజెక్ట్స్‌లో చూసే అవకాశాలు ఉన్నాయంటూ" టాక్ వినిపిస్తోంది.కృతి ఫొటోలు నెటిజన్లను ఎంతగా ఆకట్టుకున్నాయో ఆమె పెట్టిన క్యాప్షన్ కూడా అంతే ఆకర్షణీయంగా ఉంది "మీరు ఆకర్షించాలనుకునే శక్తిగా ఉండండి.". మొత్తానికి స్పోర్టీ లుక్‌లో కృతి షెట్టి.. మరోసారి ట్రెండింగ్ స్టైల్ ఐకాన్‌గా ముద్ర వేసిందనడంలో సందేహమే లేదు. మరి అమ్మడికి రానున్న రోజుల్లో ఎలాంటి అవకాశాలు అందుతాయో చూడాలి.

## లైట్ శారీలో రూహీ సింగ్ ఫ్యాషన్ ఎరాను బయటకు తీసుకొచ్చింది



# మూడో భాగం అంత ఈజీ కాదు సుమా..?

ఒక సినిమాగా చెప్పాల్సిన కథను రెండు భాగాలు చేసి చెప్పడమే ఒక పెద్ద టాస్క్ అనిపించగా ఇప్పుడు కథను ఇంకాస్త కొనసాగించే ప్రయత్నాలు చేస్తున్నారు మన మేకర్స్. బాహుబలి తో రాజమౌళి చేసిన ఈ ప్రయోగం బ్లాక్ బస్టర్ అవ్వడంతో ఆ తర్వాత చాలామంది అదే పంథా కొనసాగిస్తున్నారు. బాహుబలి 1,2 తర్వాత కె.జి.ఎఫ్ 1,2 వచ్చింది. ఆ తర్వాత పుష్ప 1, 2 వచ్చింది. ఇవన్నీ పాన్ ఇండియా హిట్ సినిమాలు కాగా డీజే టిల్లు, టిల్లు స్క్వేర్ ఇంకా మ్యాడ్ 1, మ్యాడ్ స్క్వేర్ లు టాలీవుడ్ లో హిట్ అందుకున్నాయి.

ఐతే రాజమౌళి కూడా బాహుబలి సినిమాను రెండు భాగాలతో ముగించాడు. ఐతే పుష్ప కథను మాత్రం సుకుమార్ ముగ్గించలేదు. అందుకే పుష్ప 3 పోస్టర్ వేశాడు. ఐతే ఒక కథను ఇలా కొనసాగించడం మాత్రం పుష్ప వల్లే అయ్యింది. పార్ట్ 3 కచ్చితంగా డబుల్ క్రేజ్ తో ఒక రేంజ్ బజ్ తో వస్తుంది. ఐతే పుష్ప 3 సినిమా చేయడం అన్నది అంత ఈజీ విషయం కాదు.పుష్ప 2 క్లైమాక్స్ లో తన ఫ్యామిలీతో పుష్ప రాజ్ కలిశాడు కానీ ఏకంగా సెంట్రల్ మినిస్టర్ తోనే కయ్యాన్ని పెట్టుకున్నాడు. ఆ కథతోనే పుష్ప 3 రాబోతుంది. ఇక టిల్లు స్క్వేర్ సూపర్ హిట్ కాగా టిల్ల్య్ క్యూబ్ కూడా ఉండే ఛాన్స్ ఉంది. ఐతే టిల్లు క్యూబ్ కథ ఎలా ఉంటుంది అన్నది ఆడియన్స్ లో ఇంట్రెస్టింగ్ గా ఉంది.రీసెంట్ గా రిలీజై సక్సెస్ అందుకున్న మ్యాడ్ స్క్వేర్ కి కూడా మ్యాడ్ క్యూబ్ ఉంటుందని తెలుస్తుంది. టిల్లు, మ్యాడ్ జస్ట్ టైటిల్ ని కొనసాగిస్తూ అదే కాస్టింగ్ తో కొనసాగిస్తున్నారు. కథలను మార్చి సీక్వెల్ గా చేస్తూ సక్సెస్ అందుకుంటున్నారు. ఐతే మూడో భాగం అంటే ఆడియన్స్ ని ఎట్రాక్ట్ చేయడం వరకు ఓకే కానీ అదే రేంజ్ కథ కూడా ఉండాలి.కచ్చితంగా టైటిల్ సీక్వెల్స్ ని చేస్తున్నా ఇంట్రెస్టింగ్ స్టోరీ స్క్రీన్ ప్లే ఉంటేనే ఆడియన్స్ కి ఆసక్తికరంగా ఉండే ఛాన్స్ ఉంటుంది. మరి ఈ మూడో భాగం సినిమాల విషయంలో మేకర్స్ లెక్క ఎలా ఉందో చూడాలి. ఇక సీక్వెల్స్ విషయానికి వస్తే దేవర 1, సలార్ 1 ల తర్వాత రాబోయే రెండేళ్లలో దేవర 2, సలార్ 2 లు రాబోతున్నాయి. ఈ సీక్వెల్స్ మీద కూడా భారీ అంచనాలు ఉన్నాయి.





